# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 29, మే 2025 16 పేజీలు




## అంగన్‌వాడీ అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదు

- అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క

16వ పేజీలో...

## సర్కార్ దవాఖానలో కలెక్టర్ సతీమణి ప్రసవం

2వ పేజీ...



2వ పేజీలో...

# వ్యవసాయశాఖలో వింత లీలలు

ఫార్మర్ రిజిస్ట్రేషన్ పేరిట రైతులకు టోకరా...

ఒక్కో రైతు నుండి 30 రూపాయలు వసూలు..

ప్రభుత్వ విధుల్లో ప్రవేటు వ్యక్తి దందా..?

ప్రవేటు వ్యక్తితో అన్ లైన్ ప్రక్రియ

తేగడ క్లస్టర్ లో ఏం జరుగుతుంది..?

తేగడ ఏఈవో డిప్యూటేషన్ పై విధులు..

వసూలు దందా పై విచారణ చేస్తే వెలుగులోకి చీకటి కోణాలు

ప్రవేటు వ్యక్తితో రిజిస్ట్రేషన్ చేయించకూడదు

డబ్బులు వసూళ్లు మా దృష్టికి రాలేదు విచారిస్తాం...

మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య

చర్ల, (ప్రభాతవార్త) కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. ఈ పథకాలను నేరుగా రైతులకు అందించేందులకు ఓ గుర్తింపు కార్డును ఇవ్వాలని నిర్ణయించింది. పట్టదారు పాస్ బుక్ ఉన్న రైతులకు వ్యవసాయశాఖ ద్వారా ఐడి కార్డును అందించేందుకు చర్యలు చేపట్టింది. ముఖ్యంగా ఈ కార్డు ద్వారా కిసాన్ సమ్మాన్ నిధి సాయిల్ హెల్త్










## వ్యవసాయశాఖలో వింత లీలలు

### (మొదటి పేజీ తరువాయి..)

కార్డు ఫజల్ భీమా యోజన వంటి పథకాలకు మరియు పిఎం కిసాన్ పథకానికి గుర్తింపు కార్డును ప్రమాణికంగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు జారీచేసింది.

కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఐడీ కార్డు పొందే రైతులు నేరుగా మండల వ్యవసాయశాఖ అధికారి లేదా మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి ( ఏఈవో ) కార్యాలయాలకు వెళ్లి తమ భూములకు సంభందించిన పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ ఆధార్ నెంబర్ తో లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని వారికి అందజేయాలి.ప్రభుత్వం అందించే 11 అంకెల ఐడీ కోసం రైతు పేరు ఆధార్ నెంబర్ మొబైల్ నెంబర్ పట్టాదారు పాస్ బుక్ వివరాలు భూమి రకం సర్వే నెంబర్లు సాగుచేసిన పంట భూమి వివరాలను నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిస్తారు.రైతుల ప్రయోజనార్ధం ప్రభుత్వం చేపట్టిన పథకంలో రిజిస్ట్రేషన్ సమయంలో ఒక్కో రైతు నుండి ముప్పై నుండి యాభై రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి.

**రైతుల రిజిస్ట్రేషన్ పేరిట వసూళ్లు..**

వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ పేరిట రైతుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం చర్ల మండల వ్యవసాయశాఖ పరిధిలో తేగడ చర్ల సత్యనారాయణ పురం క్లస్టర్లు ఉన్నాయి.ఆయా క్లష్టర్లలో రైతుల ఐడీ కార్డు రిజిస్ట్రేషన్ పక్రియ పదిహేను రోజుల నుండి జరుగుతుంది.మారుమూల గ్రామాల నుండి వ్యవసాయ శాఖ కార్యాలయానికి రైతులు రాలేని పరిస్థితి లో ఏఈవోలు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయ సముదాయంలో రైతుల రిజిస్ట్రేషన్ పక్రియ కొనసాగిస్తున్నారు.దీంతో గ్రామీన ప్రాంతాల నుండి రాలేని రైతులకు ఎంతో ప్రయోజనకరంగానే ఉంటుంది.గ్రామీన ప్రాంతానికి వెళ్లిన క్రమంలో ఓ ప్రవేటు వ్యక్తి రైతుల నుండి ఒక్కో రిజిస్ట్రేషన్ కు ముప్పై రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపనలు బలంగా వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ విధుల్లో ప్రవేటు వ్యక్తి..**

ఫార్మర్ రిజిస్ట్రేషన్ పక్రియ చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఏవోలకు ఏఈవోలు వెబ్ సైట్ సంభందించిన లాగిన్ కోడ్ ఎలాట్ చేసింది.దీనిని ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే వినియోగించాలి. ప్రవేటు వ్యక్తులతో ఈ పని చేయించ కూడదనే నిభందనలు ఉన్నాయి..ప్రభుత్వ నింభందనలు పట్టించుకోకుండా తేగడ క్లస్టర్ లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి ఓ ప్రవేటు వ్యక్తికి తన లాగిన్ ఇచ్చి నేరుగా గ్రామాలలోకి సదరు వ్యక్తి వెళ్లి రైతుల భూములకు సంభందించిన సమాచారం నమోదు చేస్తున్నట్లు తెలిసింది.రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత ఆ వ్యక్తి ఒక్కోరైతు నుండి ముప్పై రూపాయల నుండి యాభై రూపాయలు వసూలు చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు.చినముసిలేరు బెస్త కొత్తూరు మరికొన్ని గ్రామలలో ఇప్పటికే రిజిస్ట్రేషన్ పక్రియ ముగిసింది.రిజిస్ట్రేషన్ ద్వారా ప్రవేటు వ్యక్తి భారీగానే పైసలు వసూలు చేస్తున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

**తేగడ క్లస్టర్ లో ఏం జరుగుతుంది..?**

తేగడ క్లస్టర్ లో విధులు నిర్వహించే ఏఈవో కి పది నెలల క్రితం జరిగిన సాధారణ బదిలీల్లో నర్సాపురం ట్రాన్ఫర్ అయ్యింది.నర్సాపురంలో విధులు నిర్వహిస్తున్న ఏఈవో కు తేగడ క్లష్టర్ కు ట్రాన్ఫర్ అయ్యారు.అయితే వారిరువులు మ్యూచ్ వల్ పద్దతిలో తేగడ ఏఈవో నర్సాపురానికి నర్సాపురం ఏఈవో తేగడ కు డిప్యూటేషన్ పై వచ్చి ఉద్యోగ భాద్యతలు నిర్వహిస్తున్నారు..ఈ వ్యవహరంలో వ్యవసాయశాఖలోని ఓ ఉన్నతాధికారి ప్రమేయం ఉన్నట్లు వినికిడి..ఉద్యోగ బాద్యతల్లో డిప్యూటేషన్ పక్రియ సర్వసాధారణం..కానీ తేగడ క్లష్టర్ పరిధిలో ఓ ప్రవేటు వ్యక్తితో రిజిస్ట్రేషన్ పక్రియ కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటో వ్యవసాయశాఖ అధికారులకే తెలియాలి...నిభందనలకు విరుద్దంగా వ్యవసాయశాఖ లో రిజిస్ట్రేషన్ పేరిట జరుగుతున్న వసూలు దందా పై వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు విచారణ చేపడితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది..

**ప్రవేటు వ్యక్తితో సర్వే చేయించ కూడదు..డబ్బుల వసూలు విషయం మా దృష్టికిరాలేదు..**

కేంద్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనార్ధం చేపట్టిన ఐడి కార్డు పక్రియలో రైతులు నేరుగా వ్యవసాయ కార్యాలయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రవేటు తేగడ క్లస్టర్ ప్రవేటు వ్యక్తితో రిజిస్ట్రేషన్ చేపిస్తున్న విషయంపై విచారించి చర్యలు తీసుకుంటామని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తానని ఏవో లావణ్య తెలిపారు.

# రూ.4.15 కోట్ల విలువైన ఎండు గంజాయి పట్టుకున్న పోలీసులు

**- గంజాయిని తరలిస్తున్న డిసిఎం వాహనంతో పాటు రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసిన పోలీసులు**

**- ఇద్దరు వ్యక్తులు అరెస్ట్ పరారీలో మరో ఏడుగురు**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**



**కొత్తగూడెం క్రైం, మే 28 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పడమటి నరసాపురం గ్రామ సమీపంలో వాహన తనిఖీల్లో 830 కేజీల ఎండు గంజాయి సుమారు రూ. నాలుగు కోట్ల 15 లక్షల విలువచేసే నిషేధిత గంజాయిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివరాలను వెల్లడించారు. విశ్వసనీయ సమాచారం మేరకు జులూరుపాడు పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామ పంచాయతి ఆఫీస్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో హెచ్ఆర్ఎస్ఎస్ఏహెచ్ 7375 అను నంబరు గల ఐషర్ వ్యాన్(డీసీఎం) ను ఆపి తనిఖీ చేయగా 830.540 (ఎనిమిది క్వింటాల ముప్పై కిలోల ఐదు వందల నలభై గ్రాములు) ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. దీని విలువ సుమారు రూ .4,15,27,000 రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనది. ఐషర్ వ్యానులో ఉన్న మధ్యప్రదేశ్ రాష్ట్రం బెండ్ జిల్లా హతర్కరి గ్రామానికి చెందిన జస్రం, అదే జిల్లాలోని భరై గ్రామానికి చెందిన రామ్ కుమార్ లను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టినట్టు తెలిపారు. వ్యానుకు వెనుక భాగంలో అనుమానం రాకుండా ఒక ప్రత్యేకమైన అర తయారు చేసి అందులో గంజాయిని ప్యాకెట్ల రూపంలో పెట్టి అక్రమ రవాణా చేపడుతున్నట్లు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో తులసిపాక గ్రామం నుండి గంజాయిని లోడ్ చేసుకొని భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం మీదుగా ఢిల్లీకి తరలిస్తున్నట్లు విచారణలో తెలియనట్లు పేర్కొన్నారు. నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు రవాణా చేస్తున్న వ్యక్తులు తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన డీసీఎం వ్యాన్ ను, రెండు మొబైల్ ఫోన్లు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. పరారీలో ఏడుగురు వ్యక్తులు ఉన్నట్లు తెలిపారు.ప్రభుత్వ నిషేధిత గంజాయి అక్రమ రవాణాను జిల్లా పోలీసులు సమర్ధవంతంగా అడ్డుకోవడం జరుగుతుందని, 2024 సంవత్సరంలో 112 కేసులలో 8078 కేజీలు, 2025 సంవత్సరంలో ఇప్పటి వరకు 3002 కిలోల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా అడ్డుకుని నిందితులను దాకచక్యంగా పట్టుకున్న జూలూరుపాడు సిఐ ఇంద్ర సేనారెడ్డి, ఎస్సై రవి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,ఎస్సైలు ప్రవీణ్,మరియు సిబ్బందిని ఎస్పీ రోహితి రాజు ప్రత్యేకంగా అభినందించారు.



## సర్కార్ దవాఖానలో కలెక్టర్ సతీమణి ప్రసవం

**- కలెక్టర్ సతీమణికి పురుడుపోసిన ప్రభుత్వ వైద్యులు**

**- పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన శ్రద్ధ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:**



సర్కార్ దవాఖానాల్లో మెరుగైన వైద్యం అనందిస్తున్నారనే విషయాన్ని అందరికి చాటిచెప్పారు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. ప్రైవేట్, కార్పోరేట్ ఆస్పత్రులు అంటూ పరుగులు తీసే వారికి పాల్వంచ సర్కార్ ఆస్పత్రిలో వైద్యులు మంచి వైద్యం అందిస్తున్నారని అందరికీ అర్ధమయ్యేలా చేసి చూపించారు. ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సదుద్దేశంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తన సతీమణినీ పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో చేర్పించారు. బుధవారం పండంటి మగ బిడ్డకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉన్నారు. గర్భవతి అయినప్పటి నుంచి ఆమె ను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి కి జిల్లా కలెక్టర్ ప్రతినెలా కూడా తీసుకుని వచ్చి దగ్గరుండి మరి అన్ని పరీక్షలు చేయిస్తూ ఆరోగ్య చర్యలు తీసుకుంటున్నారు ఈ క్రమంలో కలెక్టర్ సతీమణికి 9 నెలల నిండడంతో బుధవారం ఆస్పత్రికి తీసుకువచ్చారు.. జిల్లా వైద్య సమన్వయ అధికారి రవిబాబు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ రాంప్రసాద్, సర్జన్ సోమరాజు దొర, మత్తు డాక్టర్ ప్రసాద్ సమక్షంలో నర్సింగ్ ఆఫీసర్ స్వర్ణలత గైనకాలజిస్టు సరళ, అనూష లు సిజేరియన్ ఆపరేషన్ చేసి మగ బిడ్డను సురక్షితంగా తీశారు. ఈ సందర్భంగా పాల్వంచ వైద్య సిబ్బంది కలెక్టర్కు స్వీట్లు తినిపించి అందరూ సంబరాలు చేసుకున్నారు.

## కోరుట్ల తహశీల్దార్‌గా కృష్ణ చైతన్య బాధ్యతలు స్వీకరణ

**కోరుట్ల, ప్రభాతవార్త:**

కోరుట్ల తహసీల్దార్‌గా కృష్ణ చైతన్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణ చైతన్య గతంలో ధర్మపురి తహశీల్దార్ గా పనిచేయగా కోరుట్లకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తహ శీల్దార్ ను డిప్యూటీ తహశీల్దార్ మహమ్మద్ ఫారూఖీ, ఆర్.ఐ రాజేందర్ రావు, రెవెన్యూ సి బ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## కేశనపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్

**ముత్తారం, ప్రభాతవార్త:**

కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను బుధవారం నిర్వహించారు. ముత్తారం మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 500 మందికి పైగా గ్రామస్తులకు వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, గ్రామ యూత్ అధ్యక్షులు నవీన్, సన్ రైస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రక్షిత, క్యాంప్ మెనేజర్ రాజేందర్, కో ఆర్డినేటర్ సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ తిరుపతి తదితరులున్నారు.

# అంతఃరాష్ట్ర దొంగ అరెస్టు

- భారీగా బంగారు ఆభరణాలు స్వాధీనం
- మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, మే28 ః



అంతరాష్ట్ర దొంగను మణుగూరు పోలీసులు చాకచక్యంగా పట్టుకొని అతని వద్ద బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భీమవరం జిల్లా ఆకివీడుకు చెందిన గొర్రెల సత్యనారయణ అనేవ్యక్తి ఈ నెల 23న మణుగూరు పట్టణంలోని శ్రీవారి జ్యూయలరీ షాపులో 132 గ్రాముల బంగారు ఆభరణాల బాక్సును దొంగిలించుకుపోయాడు. నగల షాపు యజమాని దేవత శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్, సీసీఎస్ ఎస్సై రామారావులు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం సీసీటీవీ ఫూటేజీ, లాడ్జీలు వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఈ నెల 27న మణుగూరు మండలం పీవీకాలనీ క్రాస్‌రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్ద మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్ తన సిబ్బందితో కలిసి వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా ఒక వ్యక్తి పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకున్నారు. అతన్ని విచారించగా.. ఈ నెల 23న మణుగూరు పట్టణంలోని శ్రీవారి జ్యూయలరీ షాపులో నగలు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో అతని వద్ద నుంచి బంగారు చైన్లు-6, నల్లపూసల గొలుసు, బేబీరింగ్స్-5 సుమారు 132గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇంతకుముందు వరంగల్ సాయిగణేష్ జ్యూయలరీషాపులో దొంగతనం చేసి చిన్న బంగారు చెవికమ్మలు 20జతలు(సుమారు 30గ్రాములు) దొంగిలించినట్లు, ఇప్పటికే ఇతనిపై రెండు రాష్ట్రాల్లో 35కేసులు నమోదైనట్లు, మణుగూరు, వరంగల్‌తో పాటు తిరుపతి, కర్నూల్‌లో కూడా దొంగతనాలు చేసినట్లు ఒప్పుకోవడంతో బుధవారం మణుగూరు కోర్టుకు పంపినట్లు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్, సీసీ ఎస్సై రామారావులతో పాటు కానిస్టేబుల్ రామారావు, వెంకటనారాయణ, విజయ్‌లను మణుగూరు డీఎస్పీ రవీంద్రరెడ్డి అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా ఊరెళ్తున్నప్పుడు పోలీసులకు తెలియజేయాలన్నారు. ఇంట్లో విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదుతో పాటు, విలువైన వస్తువులు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రజలందరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

# నాడు ముగ్గురు.. నేడు మరొకరురు..

- కటకటాల్లో సైబర్ నేరస్తుడు అర్జున్
- సిద్దిపేటలో అరెస్ట్ ఖమ్మం తరలింపు...

క్రైమ్ ఖమ్మం మే 28 ప్రభాతవార్త :



ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఎట్టకేలకు కేసును చేదించారు, ఆన్లైన్లో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని మోసపోయిన కేసులో ఒక్కొక్కటి వెలుగులోకి వచ్చింది. నాడ ముగ్గురు వ్యక్తులు పట్టబడ్డారు, తాజాగా బుధవారం మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్న సంఘటన ఇది, ఈ మేరకు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు పత్రికలకు విడుదల చేశారు, ఈనెల 26వ తేదీన కోటి 62 లక్షల మోసం కేసులొ నిందితుల్ని అరెస్ట్ చేసి కోర్టులో ఆజరపరచగా కటకటాల ఊచ లు లెక్కబెడుతున్నారు, ఇదే కేసుకు సంబంధించి మరో వ్యక్తిని సిద్దిపేటలో అరెస్ట్ చేసి ఖమ్మం తరలించి సైబర్ కోర్టులో హాజరపరిచారు, నలువాల అర్జున్ (33) అనే మరో ముగ్గురు తో కలిసి ఈ మోసాల పాల్పడ్డాడు, వెరసి ఈ కేసులో మొత్తం నలుగురు విచారణలో గుర్తించిన సైబర్ క్రైమ్ డిఎస్పి సిహెచ్ ఆర్ వి ఫణిందర్ ను, ఇన్స్పెక్టర్లు రంజిత్ కుమార్ ,విజయ్ కుమార్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందినీ పోలీస్ కమిషనర్ అభినందించారు

# నిరంతరంనిఘా పెట్టండి..

- ప్రతినిత్యం నిద్రపోవద్దు...
- టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణ...
- ఆకస్మిక బృందాలు తనిఖీ...
- రైతుల్ని మోసగించవద్దు... కేసుల్లో ఇరుక్కోవద్దు...
- జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాలు

క్రైమ్ ఖమ్మం మే 28 ప్రభాతవార్త :



నిత్యం నిద్రపోవద్దు... నిరంతరం నిఘా పెట్టండి... టాస్క్ ఫోర్స్ పర్యవేక్షణ ముమ్మరం చేయండి... నియమించబడిన బృందాలు ఆకస్మికంగా తనిఖీ చేయండి... రైతులను మోసగించవద్దు... కేసుల్లో ఇరుక్కోవద్దు... జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు బుధవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ సీజన్ లో దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విత్తనాలు మాత్రమే రైతులకు విక్రయించాలని సూచించారు. ఒకవేళ నకిలీ విత్తనాలు అంటగడితే కేసులు తప్పు అని హెచ్చరించారు, ప్రతి విత్తన ఎరువులు, పురుగుమందుల దుకాణాల్లో, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు, గోదాముల్లో నిలువన్న స్టాక్ వివరాలు, విత్తనాలకు సంబంధించిన బిల్లు పుస్త కాలు, దుకాణంలోని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు, దుకాణాల నుండి సరఫరా చలానాలు అగ్రిమెంట్ వచ్చిన స్టాక్ విత్తనాల విక్రయ రిజిస్టర్, లాట్ రిజిస్టర్, రైతు విక్రయ రిజిస్టర్, లైసెన్సులు సక్రమంగా ఉన్నవి చూసుకోవాల్సి ఉంటుంది , రైతులకు ఎలాంటి కల్తీ లేకుండా స్వచ్ఛమైన విత్తనాలు విక్రయించుకోవాలని నాసిరక మాట పై నిషేధ జ్ఞానం విధించారు, ఎవరైనా ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో బలవంతంగా నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులు మోసం చేయాలని చూస్తే ఉపేక్షించరు, రైతుల సైతం విత్తనాలు కొనుగోలు సమయంలో అప్రమత్తంగా పాటిస్తూ కొనుగోలు రసీదు తప్పనిసరిగా తీసుకొని భద్రపరచుకోవాల్సి న ఆవశ్యకత ఉంది, డీలర్లు పురుగుమందుల షాప్ యజమానులు రైతులకు నకిలీ కాలం చెల్లిన విత్తనాలు ఎరువులు నిషేధితపురుగు మందులు విక్రయించ కూడదు, కొంతమంది దళారులుము టాలు గా ఏర్పడి తక్కువ డబ్బుకు విత్తనాలు ఇస్తామని ఆశ చూపి గ్రామాల్లో తిరిగే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి, కమిషనర్ ఆదేశాల పురస్కరించుకొని తొలి విడతగా ఏసీపి రహమాన్ పర్యవేక్షణలో ఎస్సై వెంకన్నతో కలిసి బోనకల్లు మండలంలోని దుకాణాలను సంయుక్తంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు తెలిపారు.

# రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యం

- రైతు బంధును మరిపిస్తున్న వరి బోనస్
- సొసైటీ ద్వారా ఐదున్నర కోట్లకు పైగా రుణమాఫీ
- పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి చేసిన వైరా ఎమ్మెల్యే

కారేపల్లి మే 28 ప్రభాతవార్త:



రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యంగా భావించి రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేయడంతో పాటు రైతు సంక్షేమం లో తెలంగాణ ప్రభుత్వం రాజీ లేకుండా పని చేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లి సొసైటీ కార్యాలయంలో పచ్చిరొట్టవిత్తనాల పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో కారేపల్లి మండలంలో 289 మంది రైతులకు రూ.73.60 లక్షల వరి బోనస్ రూ.500 వారి ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. రబీ సీజన్‌లో సైతం బోనస్ జమ కార్యక్రమం నడుస్తుందన్నారు. మండలంలో 5249 మంది రైతులకు రూ.46.19 కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రైతు భరోసా క్రింద ఇప్పచి వరకు 1500 మంది రైతులకు గాను రూ. 12.78 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. పచ్చి రొట్ట ఎరువును ప్రోత్సహించటానికి 50శాతం సబ్సిడీతో విత్తనాలు అందించటం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఎంపీడీవో జీ.సురేందర్, డీప్యూటీ తహసీల్ధార్ వెంకటేశ్వర్లు, ఏవో బీ.అశోక్‌కుమార్, సొసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, కొత్తురి రామారావు, మర్సకట్ల రోషయ్య, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, పగడాల మంజుల, మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, సురేందర్‌మనియార్, పొలగాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# అప్పుల బాధ తాళలేక ఆటో డ్రైవర్ ఆత్మహత్య

- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

ఇల్లెందు అర్బన్, మే 28, ప్రభాతవార్త:



అప్పుల బాగా తాళలేక ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇల్లెందు పట్టణంలో చోటుచేసుకుంది. ఇల్లెందు పట్టణం 14 నంబర్ బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ దుర్గాప్రసాద్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల ఆటోకి సరిగా కిరాయిలు దొరక్క ఫైనాన్స్ పెరిగి, ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. అప్పులు పెరిగిపోవడంతో మనస్థాపం చెంది మంగళవారం రాత్రి కూల్‌డ్రింక్‌లో పురుగుమందు కలుపుకుని తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం మృతదేహంతో ఇల్లెందు గవర్నమెంట్ హాస్పటల్ నుండి ర్యాలీగా ఆటో డ్రైవర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు మల్లేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు వల్ల ఆటో డ్రైవర్లు అప్పుల బాధతో మరణిస్తున్నట్లు తెలిపాడు. అయినా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. మరణించిన దుర్గాప్రసాద్ కుటుంబంతో పాటు ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. దుర్గాపాసీ మృతదేహాన్ని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సందర్శించారు. మృతదేహంపై పుష్పగుచ్చం పెట్టి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ జిల్లా మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఆటో యూనియన్ నాయకులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని నిరసన తెలిపారు.

# రేషన్ బియ్యం పట్టివేత

అశ్వాపురం, ప్రభాతవార్త, మే 28:



అక్రమంగా తరలిస్తున్న ముప్పై క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి. వివరాలలోకి వెళితే బూర్గంపహాడ్ మండలం నుండి అశ్వాపురం కు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు సీతారాంపురం గ్రామం వద్ద తమ సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు ముప్పై క్వింటాల రేషన్ సన్న బియ్యం మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకొని రేషన్ బియ్యం తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ ఒక ప్రకటనలో తెలిపారు.

# లారీ ఢీకొని మూడు పాడి గేదెలు మృతి

పెనుబల్లి, మే 28, ప్రభాతవార్త:



లారీ ఢీ కొట్టడంతో మూడు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. పెనుబల్లి గ్రామం గోదా తిరుపతిరావు రైతు కు చెందిన మూడు పాడి గేదెలు బుధవారం తెల్లవారుజామున మేతకని బయలుదేరాయి. పెనుబల్లి వద్ద జాతీయ రహదారిపై దాటుతున్న గేదెలను వి ఎమ్. బంజర వైపు కంకర లోడుతో వస్తున్న టిప్పర్ లారీ ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలతో గేదెలు మృతి చెందాయి. కుటుంబ పోషణ, జీవనాధారమైన పాడి పశువులు రోడ్డు ప్రమాదంలో చనిపోవడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ. 2.50 లక్షలు నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు. ఘటన స్థలంలో పెనుబల్లి పశు వైద్యులు మృతి చెందిన గేదెలకు పోస్టుమార్టం నిర్వహించారు. జీవనాధారం కోల్పోయి విచారణ వ్యక్తం చేస్తున్న బాధిత పాడి రైతు గోదా తిరుపతిరావు కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని స్థానిక గ్రామస్తులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు భద్రాచల పట్టణంలోని కూనవరం రోడ్డులో ఆయన విగ్రహం వద్ద ఘనంగా పుట్టినరోజు వేడుకలు ఈ సందర్భంగా మహబూబాద్ పార్లమెంటు అడాక్ కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఒక పార్టీ స్థాపించి తొమ్మిది నెలలు అధికారం చేపట్టిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని గిరిజన హరిజన వెనకబడిన తరగతులు మైనార్టీ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి మిథులా స్టేడియం నిర్మాణం ఎన్టీఆర్ హయాంలో జరిగిందని, భద్రాచలం కరకట్ట నిర్మాణం సెంట్రల్ లైటింగ్ భద్రాచలం నుండి లొట్టిపిట్ట గండివరకు రహదారి నిర్మాణం అనేక రకాలైన బ్రిడ్జిలు ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక హెల్త్ సెంటర్లు ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన విషయం ప్రజలందరూ గమనించాలని అన్నారు. శబరి నదిపై బ్రిడ్జి నిర్మాణం, తాలిపేరు నదిపై బ్రిడ్జి నిర్మాణం తెలుగుదేశంలో నిర్మితం అయ్యాయని ఈ సందర్భంగా ఈ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచాల రాజారాం, తాళ్లూరు చిట్టిబాబు, కొడాలి చంటి, పోటు వెంకటేశ్వర్లు, నూతలపాటి దాసయ్య, కొండవీటి అశోక్, కొర్లపాటి రాము, పల్లింటి దేశప్పు, బోడెపుడి కృష్ణమూర్తి, ఎల్లంకి రవి, పోటు రాంబాబు, పోటు నరేష్, రేపాక రాంబాబు, కిరీటి గుణ్ణం రమేష్, తాళ్లూరు అనసూయ, తాత సీత, ఎన్టీఆర్ అభిమానులు దేశభక్తి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు






## జిల్లా అథ్లెటిక్స్ విజేతలుగా భద్రాచలం క్రీడాకారులు

సారపాక, ప్రభాతవార్త :

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి మహేందర్ అధ్యక్షతన పాల్వంచలో మంగళవారం జరిగిన జిల్లా అథ్లెటిక్స్ కాంపిటేషన్లో భద్రాచలం క్రీడాకారులు జిల్లా స్థాయిలో గెలుపొందారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు పాకాల దుర్గాప్రసాద్ చేతులు మీదుగా బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని, భద్రాచలం నుండి ఒక్క జిల్లా స్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మనదేశానికి పేరుప్రఖ్యాతలు తేవాలని కోరుతూ క్రీడాకారులకు ఎప్పటికప్పుడు మెళకువలు చెబుతూ వాళ్ళ గెలుపు కోసం శ్రమిస్తున్న జన్ను గిరిప్రసాద్ ను అభినందిస్తూ జూన్ 1న హైదరాబాద్ జింఖాన స్టేడియంలో లో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొనే ఈ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మదన్ లాల్ చిత్ర పటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ మృతి పట్ల భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. బుధవారం అంబేద్కర్ సెంటర్లోని ఆఫీస్ వద్ద మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీకి ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. నివాళులు అర్పించిన వారిలో మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, రావూరి రవి కిరణ్,చిట్టి మల్ల అనిల్ కుమార్,సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, మహిళా విభాగం నాయకులు రవికుమారి, ప్రియాంక, యువజన విభాగం నాయకులు కొల్లిపాక శివ,నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీలో చేరికలు బహుజన చైతన్యానికి నిదర్శనం -కొండా చరణ్

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల కేంద్రంలో బీఎస్పీ కార్యాలయంలో బీఎస్పీ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీలో లక్ష్మీకాలనీకి సంబంధించిన కారం రామకృష్ణ, తేగడ గ్రామానికి చెందిన బర్ల సుధాకర్, చర్ల గ్రామానికి చెందిన పొనగంటి సాగర్లు పార్టీలో చేరారు. ఈ చేరికకు హాజరైన పార్టీ మండల అధ్యక్షులు కొండా చరణ్ ముందుగా వీరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ ... బీఎస్పీ అధికారంలోకి రావడం ద్వారానే అణగారిన జాతులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీ ప్రజల హక్కులు కాపాడబడతాయని, భారత రాజ్యాంగం రక్షించబడుతుందని పేద ప్రజల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. అగ్రవర్ణ ఆధిపత్య కులాల స్వార్థ రాజకీయాలు జరుగుతున్న ఈ తరుణంలో వీరు బహుజన్ సమాజ్ పార్టీలో చేరడం ఎంతో శుభ పరిణామం అని ఎంతో సంతోషించదగ్గ విషయమని ఈ పరిణామం బహుజన చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. బీఎస్పీ పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చిన ఈ మూడు కుటుంబాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కుటుంబాలకు పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి కొండా కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికులకు బీజేపీ ఘన సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చేపట్టిన పుణ్యశ్లోక అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి ఉత్సవాలలో భాగంగా, భద్రాచలంలో చేనేత కార్మికులకు బుధవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా కన్వీనర్ జల్లారవు చేతులమీదుగా పులిపాటి రామాంజనేయులు, పట్టా బత్తుల సత్యనారాయణ, సింధం వోదెయ్య, జొన్నదుల కనకయ్య, గడ్డం రాజు, చింతకింది సుదర్శన్, జొన్నదుల రాజు, దేవరపల్లి వెంకటేశ్వర్లులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మహిళా మోర్చా కో కన్వీనర్లు గూడ విజయ, ముక్కెర కోటేశ్వరి, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, ములిశెట్టి రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బయ్య, ముత్యాల చంద్రశేఖర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, కార్యదర్శి అన్నెం హరీష్, జి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీను సందర్శించిన యూత్ కాంగ్రెస్ నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకునే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ది ప్రవీణ్, మండల సెక్రటరీ కొర్సా జంపన్న నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ)ని సందర్శించారు. సంబంధిత వైద్య సిబ్బందితో మాట్లాడి, పీహెచ్‌సీలో అవసరమైన మౌలిక వసతుల కొరత, సమస్యలు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో గుర్తించబడిన సమస్యలను జిల్లా నాయకత్వానికి , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, డీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యలకు నివేదించి తగిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేయనున్నట్లు తెలియజేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా యూత్ కాంగ్రెస్ ఎప్పుడూ పని చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పొంది రోహిత్, రాయపూడి సునీల్,కుర్సం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీపై జీలుగు విత్తనాలు

చర్ల, ప్రభాతవార్త :



చర్ల సొసైటీ ఆధ్వ ర్యంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం 50 శాతం రాయితీపై 30 కేజీల బస్తా పూర్తి రూ.4275ల విలువ గల జీలుగు విత్తనాలు బస్తాను రూ.2137.50లకే అందజేస్తుందని పీఏసీఎస్ పీఏసీఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సబ్సిడీపై రైతులకు జీలుగు విత్తనాలు అందజేశారు. అలాగే సొసైటీ నందు జీలుగు విత్తనాలు 166 బస్తాలు, బీపీటీ -5204 రకం వరి విత్తనాలు 120 బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వాటి ధర 25 కేజీల బస్తా రూ.1135లు చెల్లించి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎస్.లావణ్య, ఏఈవో ఎండీ అఫ్రీద్, సంఘ సీఈవో జిలాని, మాజీ సర్పంచ్ కోరం నాగేంద్రరావు, రైతులు కల్లూరి పాపారావు, కోరం సమ్మారావు, పాయం వెంకటేశ్వరరావు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘననివాళి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా లక్ష్మీనగరం ప్రధాన కూడలి వద్ద పార్టీ మండల అధ్యక్షులు కొమరం దామోదరరావు జెండా ఆవిష్కరణ చేసి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పార్టీ సభ్యులు పిలక కొండారెడ్డి వారికి సభ్యత్వ కార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెల్లావేణు గోపాల్, నల్లూరి వీర్రాజు, ముళ్ళపూడి ప్రసాద్, చుక్కా నాగార్జున రెడ్డి, తాళ్ళూరి వీర్రాజు, భాస్కర్, శ్రీనివాస్, పిలకా నాగేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్గంలో లంబాడీ ఎమ్మెల్యేలకు చోటు కల్పించాలి

**కొత్తగూడెం టౌన్, మే 28 – ప్రభాతవార్త:**

స్థానిక కొత్తగూడెం పట్టణంలో సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ శ్రీనివాస్ నాయక్ లో ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ... సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన హైదరాబాద్ లో గాంధీ భవనం కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం అన్ని సంఘాల నుంచి ఉంటుంది అని తెలంగాణ రాష్ట్రంలో రేపు జరగనున్న మంత్రివర్గ విస్తరణ లో కాంగ్రెస్ పార్టీ లంబాడ సామాజిక వర్గ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి లంబాడా సామాజిక వర్గ ఓట్లు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీకి వేయడం వల్ల అధికారంలోకి వచ్చిందని అని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 45 నియోజకవర్గాల్లో లంబడీ లు పేద్ద సంఖ్యలో ఉన్నారు అలాంటి లంబాడ సామాజిక వర్గానికి ఇప్పటివరకు మంత్రివర్గంలోకి స్థానం కల్పించకుండా కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుందని చెప్పారు అగ్రకులాలకు మాత్రమే రాజకీయ అవకాశాలు కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం లంబడీ సామాజికవర్గానికి పూర్తిగా విస్మరించింది ఇప్పటికైనా రేపు జరగనున్న మంత్రివర్గ విస్తరణలో లంబాడ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరారు లేకుంటే తీవ్ర వ్యతిరేకత చవిచూడాల్సి వస్తుందని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని లంబాడ సామాజిక వర్గం బహిష్కరిస్తుందని రాష్ట్రవ్యాప్తంగా లంబాడ



సామాజిక వర్గం ఒక్కతాటిపై వచ్చి కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తుందని ఇప్పటికైనా లంబాడ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, రాష్ట్ర కోశాధికారి భుక్యా రవికుమార్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి బట్టు వీరన్న నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బోడ శ్రీనివాస్ నాయక్, జిల్లా కార్యదర్శి బోడ మంగ నాయక్, గౌరవ అధ్యక్షులు రమేష్ నాయక్ గుగులోతు బాలు నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ నాయక్ జిల్లా కార్యదర్శి ధారావత్ నాగరాజు నాయక్, జి రమేష్ నాయక్, బి అఖిల్ నాయక్, నాగేష్ బి నాగేష్ నాయక్, బి చైతన్య నాయక్, బి చరణ్ నాయక్, బి మహేష్ నాయక్, బి అర్జున్ నాయక్, టి లక్ష్మణ్ నాయక్, జానకిరామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రిక్రూట్‌మెంట్ సెల్‌లో రిజిస్టర్లు తనిఖీ చేసిన బృందం

**కొత్తగూడెం, మే 28 – ప్రభాతవార్త:**

సింగరేణి కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలోని రిక్రూట్మెంట్ సెల్ నందు బుధవారం సింగరేణి ఎస్టి ఉద్యోగస్తులు చీఫ్ లైజన్ ఆఫీసర్ మరియు వారి సభ్యుల బృందం తనిఖీ నిర్వహించారు. సింగరేణి సంస్థ లో ఖాళీగా ఉన్న పోస్టులను అంతర్గత మరియు ఎక్స్టర్నల్ పద్ధతిలో భర్తీ కొరకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ రిజిస్టర్లను ఈరోజు తనిఖీ చేశారు. జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నడెట్ నికోలస్ మాట్లాడుతూ... సింగరేణి ఎస్టి ఉద్యోగస్తుల చీఫ్ లైజన్ ఆఫీసర్ మరియు వారి సభ్యుల బృందం రోస్టర్ తనిఖీ పై సంతృప్తి వ్యక్తం చేశారని తెలియజేసారు. ఈ కార్యక్రమములో ఎస్‌టి ఉద్యోగస్తుల చీఫ్ లైసన్ ఆఫీసర్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య, జిఎం (పర్సనల్) రిక్రూట్మెంట్ బెర్నెడెట్ నికోలస్ , ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.భాస్కర్ రావు, జనరల్ సెక్రెటరీ బి.నాగేశ్వర రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పంతులా, కార్పొరేట్ లైజన్ ఆఫీసర్ కె . హతి రామ్,



కొర్పోరేట్ ఎస్‌టి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.రాంబాబు, కార్పొరేట్ సెక్రటరి బి. రాంసింగ్, రిక్రూట్మెంట్ సెల్ అధికారులు డిజిఎం (పర్సనల్) పి. వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కె .ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు , పిఓఎ సిహెచ్ వెంకట రమణ మరియు రిక్రూట్మెంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై జీఎం షాలేం రాజ్‌ను కలసిన రజాక్

**కొత్తగూడెం, మే 28 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజ్ ను ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ కార్మిక సమస్యల పరిష్కారం కోరుతూ కలసి రిప్రెజెంటేషన్ ను ఇవ్వడం జరిగినది. ఈ నెల 14వ తేదీన కొత్తగూడెం ఏరియాలో గైర్హాజరు కార్మికులకు రుద్రంపూర్ ఆర్ సి ఓ క్లబ్ లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగినది.ఆ కౌన్సిలింగ్ లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారు, వివిధ రకాల ఆపరేషన్ లు జరిగి డ్యూటీలు చేయలేని ఉద్యోగులు మెడికల్ రిపోర్ట్ లను అధికారులకు చూపించడం జరిగినది. ఆ కౌన్సిలింగ్ హాజరైన డాక్టర్ కూడా ఆ మెడికల్ రిపోర్ట్స్ పరిశీలించడం జరిగినది. తీవ్రమైన వ్యాధులు, ఆపరేషన్ లు అయిన ఉద్యోగులు డ్యూటీలు చేయలేకపోతున్నారు. తద్వారా ఉద్యోగ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో బాధపడు తున్నారు. కనుక వారి యొక్క ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి యొక్క సర్వీస్ తో నిమిత్తం లేకుండా మెయిన్ హాస్పిటల్ కు పంపించి వారిని అన్ఫిట్ చేసేవిదంగా తగిన చైర్యలు తీసుకోవాలని జీఎం గారిని కోరడం జరిగినది. ఈ విషయంలో



జీఎం గారు స్పందిస్తూ సరైన మెడికల్ రిపోర్ట్స్ వున్నవారికి న్యాయం జరిగే విదంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. చిలక రాజయ్య, పోశం శ్రీనివాస్, కల్వల శ్రీనివాస్,సీతారాం, సాగర్, మల్లికార్జున్,ఖాజాపాష, క్రాంతి, మూర్తి, గుత్తుల రవి, వెంకట్రామ్, ప్రశాంత్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# మంగయ్య బంజరలో ఘనంగా బొడ్రాయి ముత్యాలమ్మ ప్రతిష్ట

## - ప్రతిష్టకు భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**చంద్రుగొండ ప్రభాతవార్త:**

చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో బుధవారం బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం 5:10 నిమిషాలకు మంగళ వాయిద్యం, 6 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యావచారణ, గర్తన్యాసం, బీజన్యాసం, రత్నన్యాసం, నిర్వహించి ఉదయం ఎనిమిది గంటల 24



నిమిషాలకు నాభి శిలా (బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల 15 నిమిషాలకు గ్రామ అష్టదిగ్బంధనం, చేసి రాత్రి 9 గంటల 47 నిమిషాలకు ముత్యాలమ్మ, పోతురాజుల, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట కార్యక్రమాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామస్తులతో పాటు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్ దంపతులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా సమావేశం

**కొత్తగూడెం టౌన్, మే 28 – ప్రభాతవార్త:**



స్థానిక ఎంఆర్‌పీఎస్ ఎంఎస్‌పీ ఆఫీసులో జరిగిన సమావేశానికి జిల్లా సీనియర్ నాయకులు నల్లగట్ల వెంకన్న మాదిగ అధ్యక్షులు వహించగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వర మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంఆర్‌పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ... పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు స్వీకరించి తను పుట్టిన పురుగల్లు గడ్డపై అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వరంగల్ రైల్వే స్టేషన్ నుండి కాళోజి యూనివర్సిటీ వరకు జరుగు ర్యాలీని, జాతీయ మహాసభ విజయవంతనికై జిల్లాలోని అన్ని గ్రామాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా వరంగల్‌కు తరలి రావడానికి ఎంఆర్‌పీఎస్, ఎంఎస్ఎఫ్ జిల్లా సీనియర్ నాయకత్వం ప్రతి గ్రామం ప్రతి మండలం నుండి అధిక సంఖ్యలో వాహనాలు జన సమీకరణ పనిలో ఉండాలని పద్మశ్రీ అవార్డును జాతికి అంకితం ఇచ్చి ఢిల్లీ నుండి వరంగల్ కు మే 31న పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతం పలికేందుకు అందరూ తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్ మాదిగ, దేపంగు రమణయ్య మాదిగ, చెంగల గురునాథం మాదిగ కాకాటి బాబు మాదిగ. రావులపల్లి ఈశ్వరయ్య మాదిగ ఉష్కల కొండయ్య మాదిగ గంగాధర్ రావు మాదిగ. రాయల శ్రీహరి మాదిగ సుజాతనగర్ ఎంఎస్ఎఫ్ శీకన్వీనర్ కో కన్వీనర్ చర్ల నవీన్ మాదిగ. దంసలపూడి నాగరాజు మాదిగ బొక్క దినేష్ మాదిగ మహాజన మహిళ సమైక్య జిల్లా నాయకురాలు మేకల లత మాదిగ మహిళ సమైక్య నాయకురాలు గుండె సుహాసిని మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం, మే 28 – ప్రభాతవార్త:**



పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించుకున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సతీమణి శ్రద్ధ జితేష్ వి పాటిల్ దంపతులకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా జిల్లా కలెక్టర్ దంపతులు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యంతో పాటు ప్రసూతి చేయించుకోవటం అభినందనీయమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి, సకల సౌకర్యాలు అందించడానికి తీవ్ర కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాల్వంచ దిబీదిలో నేడు కలెక్టర్ సతీమణి ప్రసూతి తో పాటు గతంలో మోకాలు శాస్త్ర చికిత్స, కవలల గర్భిణీకి నార్మల్ డెలివరీ లాంటి అనేక అరుదైన వైద్య సేవలు అందిస్తున్న పాల్వంచ ఆస్పత్రి సూపర్డెండెంట్, డీసీహెచ్ఎస్, డాక్టర్లు, వైద్య సిబ్బందిని, నిత్యం విద్యా విధాన పరిషత్ ఆసుపత్రులను పర్యవేక్షిస్తూ, సమన్వయం చేస్తూ డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వైద్యులు వైద్య సిబ్బంది మరింత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ మరిన్ని మెరుగైన సేవలను పేదలకు అందించాలని సూచించారు. కలెక్టర్ దంపతుల నవజాత శిశువుకు దీవెనలు అందించారు.

# పాల్వంచలో మంత్రి సీతక్కకు ఘన స్వాగతం

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల, కాంగ్రెస్ శ్రేణులు**

**పాల్వంచ టౌన్, మే 28 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనకు వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ) కు పాల్వంచలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు నాయకత్వంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశానికి వచ్చినప్పుడు కొత్వాల మంత్రి సీతక్కను శాలువా,బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, మాలోతు రాందాస్ నాయక్, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, మట్ట రాగమయి, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు లను కొత్వాల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్రావు, కాపర్తి వెంకటాచారి, మాలోత్ కోటి నాయక్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, లింగయ్య నాయక్, అలెక్స్, ఎర్రం శెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాల దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**పాల్వంచ టౌన్, మే 28 - ప్రభాతవార్త:**



రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ మాజీ డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి విమలాదేవి దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. బుధవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్వాల దంపతులచే కేక్ కట్ చేయించి, శాలువా, బొకేలతో సత్కరించారు, వారికి వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పీటీసీ ఎర్రం శెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, మాలోత్ కోటి నాయక్ ,చాంద్ పాషా, పాబోలు నాగేశ్వరరావు, పాకలపాటి రోశయ్య చౌదరి, మస్నా శ్రీను, గుర్రం లక్ష్మయ్య, సాంబయ్య, వాసుమల్ల సుందర్రావు, కాపర్తి వెంకటాచారి, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, లింగయ్య నాయక్, అలెక్స్, ఎర్రం శెట్టి నరసింహారావు, ఉండేటి దానియేలు, తేజావత్ రమేష్, చారి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుగొండలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలు బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వారాధి సత్యనారాయణ ఎన్ టి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నందమూరి తారక రామారావు తెలుగుజాతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి పరిపాలన ప్రజల వద్దకు తీసుకువచ్చారన్నారు. అందులో భాగంగా రెండు రూపాయలకే కిలో బియ్యం, అందించి పేదవారి కడుపు నింపారన్నారు. పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండలాలను ఏర్పాటు చేసి సుపరిపాలన ప్రజలకు అందించారన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరినీ హక్కున చేర్చుకున్నారన్నారు. నేటి యువత కూడా ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చాపలమడుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు నెక్కడపు శ్రీనివాసరావు, గుగులోతు బాలు, కార్యదర్శి పోట్రూ వేణు, పద్దం వెంకటి, జిల్లా నాయకులు కొడమూరి సత్యనారాయణ, దడిగల మల్లేష్, మద్దిపాటి రత్తయ్య, దొడ్డపునేని కృష్ణయ్య, చిట్లూరి రామారావు, నున్న శ్రీనివాసరావు, బి పరమేశ్వరరావు, విజయలక్ష్మి, చెరుకూరి కిరణ్, ఊకె మోహన్ రావు, పొడియం శేఖర్, బోడెం సత్యనారాయణ, బోడెం గోపాలకృష్ణ, ఎస్ కే యాకూబ్, చిరుమామిళ్ల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామం చేయడం వల్ల రక్తపోటు మధుమేహాన్ని తగ్గిస్తుంది

**- మండల వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక**

**- సీతాయిగూడెం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం**

**- క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



మంచి ఆహారంతో పాటు తేలికపాటి వ్యాయామం చేయడం ద్వారా రక్తపోటు మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవచ్చు అని ఎర్రగుంట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ప్రియాంక అన్నారు. బుధవారం చంద్రుగొండ మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామంలో డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి కావాల్సిన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 30 సంవత్సరాలు దాటిన వారందరూ రక్త పరీక్షలు ఉపకేంద్రం ఆరోగ్య కార్యకర్తల ద్వారా చేయించుకోని అవసరమైన చికిత్సలను పొందాలన్నారు. ఎక్కువగా చాలామందిలో మధుమేహం, రక్తపోటు, సమస్యలు అధికంగా నమోదవుతున్నాయని. దీని నివారణ మనం తీసుకునే ఆహారం చేసే వ్యాయామం వల్లే తగ్గుతాయన్నారు. అలాగే వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో మురికి నీరు, చెత్త, పిచ్చి చెట్లు, లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా, తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ చేశారు. క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు మంచి పోషక ఆహారం తీసుకోవడం ద్వారానే వ్యాధి నుండి సంపూర్ణంగా బయటపడతారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తన్మయి, ఎంఎల్ హెచ్.పి హారిక, ఆరోగ్య కార్యకర్త భవాని, హెల్త్ అసిస్టెంట్ రామదాస్, ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నీ పరామర్శించిన మాజీ మంత్రి

**పాల్వంచ టౌన్, మే 28 - ప్రభాతవార్త:**




ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్ మూర్తి తన నివాసానికి తిరిగి వచ్చారు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు పరామర్శించారు. శ్రీరామ్ మూర్తి నివాసానికి వచ్చి పరామర్శించి ఆరోగ్యం యొక్క ప్రస్తుతం పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి వారితో మాట్లాడారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మరియు బిఆర్ఎస్వీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు జూపెల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగంతో యువత నాశనం అవుతుంది...

**- ఎక్సైజ్ డీఎస్పీ కరంచంద్..**

**పాల్వంచ టౌన్, మే 28 - ప్రభాతవార్త:**



పట్టణంలోనిజిల్లా కొమ్ముగూడెం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ డి.ఎస్.పి కరంచంద్ మాదకద్రవ్యాల వినియోగం, వాటి వల్ల కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలో విద్యార్థులు మత్తు పదార్థాలైన సిగరెట్,గంజాయి వంటి మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉపాధ్యాయులు వారిని చైతన్యవంతులను చేయాలని తెలియజేశారు. విద్యార్థులను క్రీడలు, సంగీతం, యోగా, చిత్ర లేఖనం వంటి ఆరోగ్యకరమైన పనుల్లో పాల్గొనేలా చూడాలని అన్నారు. కోర్స్ కోఆర్డినేటర్ యస్. కె.సైదులు మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో మాదకద్రవ్యాల వినియోగం లేకుండా చూసేందుకు ప్రత్యేకంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిపి ఆంటీ డ్రగ్ అవేర్నెస్ కమిటీలను ఏర్పాటు చేశామని, పాఠశాల స్థాయిలో మాదకద్రవ్యాల వినియోగానకు సంబంధించిన ఏ సమస్య తలెత్తిన పాఠశాల స్థాయిలో కమిటీలు పరిష్కరించేలా వారిని చైతన్యవంతం చేయడం జరిగిందని అన్నారు. ఎక్సైజ్ సీఐ సాంబమూర్తి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు మాదకద్రవ్యాల వినియోగం కలిగే అనర్ధాలపైన చక్కటి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సాంబమూర్తి, కోర్స్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, జిల్లా రిసోర్స్ పర్సన్లు ప్రభు సింగ్, సంపత్ కుమార్, శంకర్, మోహన్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆదాని అంబానికి దేశాన్ని దోచిపెడుతున్న నరేంద్ర మోడీ

- రైతుల్ని ముంచేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- ముగ్గురు మంత్రులు ఉన్న రైతంగానికి ఉపయోగం లేదు
- తెలంగాణ రైతు సంఘం మండల సమావేశంలో

రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు, మాదినేని




**చింతకాని ప్రభాతవార్త:**

భారతదేశాన్ని ఆదాని, అంబానీ లకు తాకట్టు పెట్టి దేశ రైతాంగాన్ని పూర్తిగా అప్పులు ఊబిలో పడేలా ఈ బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ ప్రభుత్వం పై మండిపడ్డారు. బుధవారం మండల పరిధిలో రాయల వీరయ్య భవన్లో ఏర్పాటుచేసిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభలో వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న అప్పులు ఊపులో పడేసి పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థలకు వ్యాపారవేత్తలకు వారు తీసుకున్న బ్యాంకు రుణాలను మాఫీ చేస్తూ రైతాంగానికి మాత్రం నిలువునా ముంచేస్తూ అప్పులు ఊబిలో పడేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికారం దక్కించుకోవడం కోసం రైతులకు అనేక వాగ్దానాలు చేసి వాటిని అధికారంలోకి వచ్చినాక నెరవేర్చకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు రైతులకు కనీసం మద్దతు చెల్లించకుండా రైతు పండించిన పంటలను దళారీల చేతిలో మోసపోయే విధంగా ఈ దేశ, రాష్ట్ర రైతాంగాన్ని అనేక విధాలుగా నష్టం చేసిందని వారు తెలిపారు రైతులకు రుణమాఫీ చేయడం చేతకాదు గాని అందాల భామల పోటీలు పెట్టడానికి మాత్రం వేలకోట్ల రూపాయలు కేటాయించి అందాల పోటీలలో పాల్గొనటానికి వచ్చిన అనేక దేశాల భామలకు ఒక్కొక్కరికి 30 తులాల బంగారం పెట్టి వారిని సాగనంపారు ఎలాంటి వృధా ఖర్చులు వృధా ఖర్చులు పెట్టడానికి మాత్రం డబ్బులు వస్తాయి కానీ దేశానికి అన్నం పెట్టే రైతుకి రుణమాఫీ చేయడానికి మాత్రం డబ్బులు ఉండవని అయన మండిపడ్డారు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను ఇ ప్పటికైనా నెరవేర్చాలని లేకపోతే రాబోయే రోజుల్లో తాగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఒకే జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉన్నారు . అందులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కూడా ఉన్నాడని రైతులు ఒక సమావేశంలో ప్రశ్నించినప్పుడు రైతులు నష్టపోయే పంటలు ఎవరు వేసుకోమన్నారు పంటలు వేసుకోవాలని అవహేళనగా మాట్లాడిన పరిస్థితులు ఈ జిల్లాలో కనిపిస్తున్నాయన్నారు. రైతు రుణమాఫీ తక్షణమే నెరవేర్చాలని రెండు లక్షల పైబడి ఉన్న రైతులకి కూడా ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయలు మాఫీ చేసి తీరాలనన్నారు అట్లాగే కౌలు రైతులు ఏడాదికి 12,000 ఎకరానికి ఇస్తామని వాగ్దానం చేసిన పరిస్థితి మనకు తెలుసనీ దానిని కూడా నెరవేర్చాలని తెలిపారు ఈ కార్యక్రమంలో. రైతు సంఘం మధిర డివిజన్ నాయకులు మడిపల్లి గోపాలరావు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాచబంటి రాము, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు రైతు సంఘం నాయకులు వెంకట నరసయ్య నన్నక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మండల రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక

రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా మడిపల్లి కిరణబాబు, కొత్తపల్లి వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరితో పాటు మరో 17 మందితో నూతన కమిటీ వేయడం జరిగింది.

# విత్తన దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని విత్తన దుకాణాలను టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయ అధికారి పి. వినయ్ కుమార్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ వెంకన్న విత్తన దుకానుదారుల లైసెన్సులు మరియు విత్తనాల స్టాకును పరిశీలించడం జరిగింది. నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపిక లో జాగ్రత్త వహించాలి. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్లు వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. కొనుగోలు సమయంలో బిల్లును తప్పనిసరిగా తీసుకోండి, బిల్లుపై డీలర్ మరియు రైతు సంతకాలు ఉండాలి. బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోండి, అవసరం అయినప్పుడు ఇది ఆధారంగా ఉపయోగపడుతుంది. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన, మంచి దిగుబడి ఇచ్చే, మార్కెట్లో పేరు పొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోండి. లైసెన్స్ లేని వ్యాపారుల వద్ద నుంచి కొనుగోలు చేయవద్దు, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వండి. గడ్డి మందు తట్టుకునే రకాలు అంటూ బీ.టీ.III విత్తనాలు అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వండి. ఇవి భారత ప్రభుత్వం నుంచి అనుమతి లేని విత్తనాలు తయారీ, విక్రయమే కాకుండా కొనుగోలు చేసిన రైతు కూడా చట్ట పరంగా బాధ్యత వహించాల్సి వుంటుంది. ఎవరైనా డబ్బు అడ్వాన్సుగా తీసుకుంటూ విత్తనాలు విక్రయిస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయండి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గోగుల హరికృష్ణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నెల 30 నుంచి ప్రారంభం కానున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

- గుమ్మా ముత్తారావు

**బోనకల్, ప్రభాతవార్త :**



ఈ నెల 30వ తేదీ నుంచి డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా ముత్తారావు యువతీ, యువకులను, ప్రజలను కోరారు. స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో డివైఎఫ్ఐ మండల కమిటీ సమావేశం మేరీగ గోపాలరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలు వద్దు ఉద్యమాలే ముద్దు అంటూ నిరుద్యోగ సమస్యపై పోరాడుదాం అని యువతి, యువకులకు పిలుపునిచ్చారు. గంజాయి, డ్రగ్స్, మాదిక ద్రవాలు నిర్మూలించాలని, యువత ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్రను చేపట్టినట్లు ఆయనతెలిపారు. నేడు దేశం, రాష్ట్రంలో యువత ఎక్కువ భాగం గంజాయి, డ్రగ్స్, మాదిక ద్రవ్యాల, చెడు వ్యసనాలు వైపు కొట్టుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మాదిక ద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని, యువత గంజాయి, డ్రగ్స్, చెడు వ్యసనాలకి బానిస కావద్దని ఉద్దేశంతో తోటే యువతను చైతన్యవంతం చేయడం కోసమే ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పని చేసుకోవటానికి ఉపాధి లేక యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ నిషేధించాలని, ఎటువంటి షరతులు లేకుండా నిరుద్యోగ యువతకి రాజీవ యువ వికాసం ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రాలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి రూ10,000 ఇవ్వాలన్నారు. స్థానిక పరిశ్రమలు స్థాపించి స్థానిక యువతకి ఉద్యోగాలు కల్పించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలలో, మోలిక సదుపాయాలు కల్పించాలని, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని తదితర డిమాండ్లతో జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని, ఈ సైకిల్ యాత్రలో యువత పెద్ద సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రావులపాటి నాగరాజు, మండల నాయకులు మరీదు వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విత్తనాలు సరఫరా చేయాలి



**బోనకల్, ప్రభాతవార్త :**

మండల వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు వ్యవసాయ విత్తనాలను సరిపడా చేయాలని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కొమ్మినేని నాగేశ్వరరావు తుళ్లూరు రమేష్ కోరారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ వ్యవసాయ శాఖ నుంచి రైతులకు విత్తనాలపై ఎటువంటి సమాచారం నేటి వరకు లేదన్నారు. మండల వ్యాప్తంగా గత వారం రోజులుగా అన్నదాతలు విత్తనాలు సాగుపై దృష్టి పెట్టారన్నారు. ప్రధానంగా జిలుగులు, జనుములు, పిల్లి పెసలు, పెసలను రైతులకు పూర్తిస్థాయిలో మండల వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉంచాలని కోరారు. వ్యవసాయ చేసిన ప్రారంభం కావడంతో మొదటగా ఈ విత్తనాలను రైతులు సాగు చేస్తారన్నారు. కానీ వీటి విషయంపై మండల వ్యవసాయ శాఖ నుంచి రైతులకు ఎటువంటి సమాచారం లేకపోవడం బాధాకరమన్నారు. అదేవిధంగా మండలంలో నకిలీ విత్తనాల విక్రయాలు జరగకుండా మండల వ్యవసాయ, పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచాలని వారు కోరారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాల బారిన అన్నదాతల పడుతూ ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాల దుకాణదారులు కూడా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టకుండా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తూ సహకరించాలని వారు కోరారు.

# బూత్ స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**మధిర మే 28 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేపుతూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మధిర నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకుల సమావేశం మధిర పట్టణ బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు .ముఖ్య అతిధులు గా జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, జిల్లా శక్తి కేంద్ర ప్రముఖ్ మందడపు సుబ్బారావు, సహా ప్రముఖ్ జ్వాలా నరసింహారావు, రాష్ట్ర ఖ మోర్చా కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నీ మండలంలో ప్రతి బూత్ స్థాయిలో పటిష్టమైన పార్టీ నిర్మాణం జరగాలని అన్నారు. ప్రజా సమస్యలు పై దృష్టి పెట్టి ప్రజల పక్షాన పోరాటం చేయాలన్నారు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా ప్రతి నాయకులు కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ప్రతి మండలంలో శక్తి కేంద్ర ఇంచార్జి ప్రముఖ్ లను ఏర్పాటు జరగాలని కోరారు. పటిష్టమైన కమిటీలు ఏర్పాటు చేయాలని, స్థానిక ఎన్నికల్లో గెలుపే ద్యేయం గా మండల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పని చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బాధ్యులు చిలివేరు సాంబశివరావు, గుగులోతు నాగేశ్వరావు, అనగాని రామారావు, కుంచం కృష్ణారావు, కృష్ణారావు, తాళ్లూరి సురేష్, జంపాల రవి, చంద్రశేఖర్ రెడ్డి, వీరపనేని అప్పారావు, యోగేశ్వరావు, మీనుగు శంకర్, జడ కృష్ణ, కృష్ణ రెడ్డి, నున్నా వెంకయ్య, మెట్టెల వినయ్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మధిర నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం వల్లనే నేను మధిర ప్రజలకు సేవ చేయగలుగుతున్నా..డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రజలకు మంచి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్న భగవంతుడు అందుకే ఋతుపవనాలు ముందే వచ్చాయి**

**రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా నిధులను వెచ్చిస్తున్న ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం**

**ఎడవెల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి ఆశీస్సులతో ఎన్నికల ప్రచార కార్యక్రమం మొదలు పెడతాను.**



ప్రభాతవార్త ముదిగొండ.

ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో ప్రజాపాలన అందిస్తున్నందుకు భగవంతుడు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి తెలంగాణ రాష్ట్రానికి ఋతుపవనాలను ఈ సంవత్సరం ముందే తీసుకొచ్చారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భగవంతుడి ఆశీస్సులతో రాష్ట్రంలో ఇక సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు పండుతాయన్నారు. బుధవారం మధిర నియోజకవర్గం ముదిగొండ మండలం ఎడవల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహాస్వామి ఆలయ రాజగోపురం, ముఖ మండపం, విశ్రాంతి భవనాలకు రూ. 4.75 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు.

రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర నిధులను వెచ్చిస్తూ ప్రజా సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టించి సృష్టించిన సంపదను ప్రజలకు పంచడానికి కొత్త పథకాలను తీసుకొచ్చి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు.

ఉద్యోగ అవకాశాలు రానటువంటి యువత స్వయం ఉపాధితో రాణించడానికి జూన్ 2న 5లక్షల మందికి రాజీవ్ వికాసం పథకం ద్వారా 8 వేల కోట్ల రూపాయలు అందిస్తున్నామన్నారు. యూపీఏ చైర్పర్సన్ సోనియాగాంధీ నేతృత్వంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన ఆర్ఓఎఫ్ ఆర్ చట్టం ద్వారా హక్కు పత్రాలు పొందిన గిరిజన భూములకు సౌర విద్యుత్తు ద్వారా సాగునీరందించడానికి 12,600 కోట్ల రూపాయలతోఇందిరా సౌర గిరి జల వికాసం పథకం తీసుకొచ్చి గిరిజనుల అభ్యున్నతికి పాటుపడుతున్నామని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా రేషన్ దుకాణాల ద్వారా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని కేవలం తెలంగాణ రాష్ట్రం మా త్రమే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రాష్ట్రం లో నాలుగు లక్షల 50వేల మంది పేదల కు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బడ్జెట్లో నిధు లు కేటాయించామన్నారు. రైతులకు 22 వేల కోట్ల రూపాయలను రుణ మాఫీ చేశామన్నారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12 వేల రూపాయల సాయం అందిస్తున్నామని చెప్పారు. పంట పెట్టుబడికి ఎకరాకు రైతులకు రైతు భరోసా ద్వారా 12 వేల రూపాయలు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా, మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి లక్ష కోట్లు రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని వివరించారు. ఆరోగ్యశ్రీ 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచమన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ప్రణాళిక బద్ధంగా ప్రతి రూపాయిని ప్రజల అవసరాల తీర్చడానికి ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రభుత్వానికి భగవంతుడు చల్లని చూపులు, ఆశీస్సు లు మెండుగా ఉన్నందునే వరుణ దేవుడు మన రాష్ట్రానికి ముందే వచ్చాడని అన్నారు.

**ప్రతి ఎన్నికల ప్రచారం ఇక్కడి నుంచి మొదలు పెడతాను**

ప్రతి ఎన్నికల ప్రచార కార్యక్రమం ఎడవల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సు లు తీసుకొని ఇక్కడి నుంచే మొదలు పెడతానని అన్నారు. శ్రీ యోగనంద లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు, నియోజకవర్గ ప్రజల ఆదరణతో ఎమ్మెల్యేగా గెలుపొందడం వల్ల కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బాధ్యతలను అప్పగించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కీలక భూమిక పోషించడానికి మధిర ప్రజలు అవకాశం ఇవ్వడం వల్లే శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి 4 కోట్ల 75 లక్షల రూపాయలు తీసుకురావడంలో నాతో పాటు మీ అందరి పాత్ర ఉన్నదన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి దేవాలయ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆలయంలో యాగం చేశామన్నారు.



**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అపూర్వ స్వాగతం**

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం పనుల శంకుస్థాపనకు ఎడవెల్లి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ముదిగొండ మండల కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు అపూర్వంగ స్వాగతం పలికారు. మహిళలు బోనాలు ఎత్తుకొని మంగళ హారతులతో దీవించి వీర తిలకం దిద్ది స్వాగతం పలుకగా, గ్రామ కాంగ్రెస్ శ్రేణులు క్రేన్ సాయంతో భారీ గజమాల వేసి సత్కరించారు. సన్నాయి మేళాలు, డప్పు వాయిద్యాలతో గ్రామంలో వేల మందితో భారీ ఊరేగింపు జరిగింది. ఈ ర్యాలీలో కోలాటం కళాకారుల ఆటపాటలు, డప్పు కళాకారుల దరువులు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రచారరథం నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దంపతులు ర్యాలీలో ముందుకు సాగగా, దారి పొడవున బంతి, గులాబీ పూల వర్షం కురిపిస్తూ కార్యకర్తలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆలయం వద్దకు కుటుంబ సమేతంగా చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆలయ అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భట్టి దంపతులు ఆలయ అర్చకులు నిర్వహించిన హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేద పండితులు అర్చకులు ఉప ముఖ్యమంత్రి భట్టి దంపతులకు వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి సతీమణి మల్లు నందిని, కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యం, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, ముదిగొండ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు మాజీ జెడ్పిటిసి బుల్లెట్ బాబు, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యల్లగొండ స్వామి, కందిమల్ల వీరబాబు, ఉసికెల రమేష్ , ఉన్నం పూర్ణచంద్రరావు, మల్లెల అజయ్, భూక్య ధర్మానాయక్, మరికంటి వెంకటేశ్వర్లు, పందిరి అంజయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పంతులు నాయక్ తండాలో పడకేసిన పారిశుధ్యం

**దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలు**

**పంచాయతీ కార్యాలయం ఎదుట పూడికతో డ్రైనేజీ**

**మూడు నెలలుగా పనిచేయని పంచాయతీ ట్రాక్టర్**



కారేపల్లి మే 28 ప్రభాతవార్త : మూడు నెలలుగా పంచాయతీ ట్రాక్టర్ పనిచేయకపోవడంతో పంచాయతీ పరిధిలోని రెండు గ్రామాల్లో పారిశుధ్యం జరగక ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపెడుతుంది. పంచాయతీ పర్యవేక్షణ అధ్వాన్నంగా ఉందనడానికి నిదర్శనం పంతులు నాయక్ తండ. వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం తొడితలగూడెం గ్రామపంచాయతీ పరిధిలో పంతులు నాయక్ తండ తొడిదలగూడెం గ్రామాల్లో గత కొన్ని రోజులుగా డ్రైన్లు శుభ్రం చేయకపోవడంతో పాటు రహదారి మార్గాలపై చెత్తాచెదారం తొలగించకపోవడంతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పంతులు నాయక్ తండ గ్రామంలో ఏర్పాటు చేసిన డ్రైనేజీలు అస్తవ్యస్తంగా ఉండడంతో నేడు ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపెడుతున్నాయి. ప్రధాన రహదారి మార్గం పక్కన డ్రైనేజీల ఎత్తుగా ఉండటంతో రహదారి మార్గం పైనే వరద నీరు నిలుస్తుంది. ఇదే క్రమంలో డ్రైనేజీలు నిర్మాణాలు సక్రమంగా లేకపోవడంతో మురికి నీరు నిల్వ ఉంటుంది. దీంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. లక్షలాది రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన పంచాయతీ ట్రాక్టర్ మూడు నెలలుగా పని చేయకపోవడంతో రహదారుల ప్రక్కనే పారిశుధ్యం కనబడుతుంది. ఇండ్ల ముందు చెత్తాచెదారంతో నిండిన గోన సంచులు దర్శనమిస్తాయి. ఇకపోతే తొడిదిలగూడెం గ్రామపంచాయతీ ఎదురుగానే డ్రైనేజీ మట్టితో పూడి పోవడంతో రహదారిపైనే మురికి నీరు ప్రవహిస్తుంది. ఇదే పరిస్థితి వర్షాకాలంలో కొనసాగితే ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ స్పందించి పంచాయతీ ట్రాక్టర్ మరమ్మతులు చేయడంతో పాటు చెత్తాచెదారం తొలగించి డ్రైనేజీలో మురికి నీరు తొలగించే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





## కొండరెడ్ల సంక్షేమానికి కృషి

**భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్**



అశ్వారావుపేట రూరల్, మే 28 ప్రభాతవార్త: మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు తప్పనిసరిగా మౌలిక వసతులు కల్పించి వారి సంక్షేమానికి కృషి చేస్తానని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం అశ్వారావుపేట మండలం తిరుమల కుంట గ్రామంలో కొండ రెడ్ల గిరిజనులను కలిసి వారికి కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా పీఎం జన్మన్‌పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని, సొంత స్థలము ఉన్న కొండరెడ్లకుటుంబాలకు పీఎం జన్మన్ పథకం కింద ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. నిరుద్యోగులైన కొండ రెడ్ల గిరిజన యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవచని అన్నారు. కొండరెడ్ల విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా గురుకులంలో ఆశ్రమ పాఠశాలలో సీట్లు ఇప్పిస్తామని, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం కాలేజీ ఫీజు లేదా ల్యాప్‌టాప్ అందిస్తామని అన్నారు. మొదటి సంవత్సరం బీటెక్ చదువుతున్న ధనలక్ష్మికి సోమవారం నాడు లాప్టాప్ ఐటీడీఏ ద్వారా అందిస్తామని, నిరుద్యోగులైన యువతి, యువకులుతప్పనిసరిగా జాబ్ మేళాలో పాల్గొని ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. తిరుమల కుంట గ్రామములో మంచినీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కమ్యూనిటీ హాల్ కావాలని గ్రామస్తులు కోరగా ఏ ఈ ల ద్వారా సర్వే చేయించి దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయించి తప్పనిసరిగా గ్రామస్తులు కోరిన విధంగా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, అశ్వారావుపేట ఎంపీడీవో ప్రవీణ్, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ మదన్, తిరుమల కుంట పంచాయతీ సెక్రెటరీ కార్తీక్, పాతరెడ్డిగూడెం వినాయకపురం పంచాయతీ సెక్రెటరీ సందీప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు కన్నీటి వీడ్కోలు....

**పాడె మోసిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు,మాజీ మంత్రి పువ్వాడ నేతలు..**

**అంత్యక్రియలకు హాజరైన తాజా మాజీ నేతలు**

**అంతిమ వీడ్కోలుకు భారీగా తరలివచ్చిన జనం**

**అంత్యేక్రియలు నిర్వహించిన కుమారుడు**

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

వైరా మాజీ శాసనసభ్యుడు బానోతు మదన్లాల్ కు బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మంత్రులు రాజ్యసభ సభ్యులు ముద్దిరాజు రవిచంద్ర తో పాటుగా వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నేతలు అంతిమ వీడ్కోలు . బానోతు మదన్లాల్ మంగళవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే . ఖమ్మంలోని తన నివాసంలో ఆయన పార్థివ దేహాన్ని ఉంచిన కుటుంబ సభ్యులు బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఖమ్మం నుండి తమ సొంత గ్రామమైన రఘునాథపాలెం మండలం



ఈర్లపుడికి పార్థివ దేహాన్ని భారీ ర్యాలీతో తరలించారు . ఈ సందర్భంగా మదన్ లాల్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించేందుకు పెద్ద సంఖ్యలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘాలతో పాటు ప్రజలు తరలివచ్చారు . గ్రామ సర్పంచి నుండి ఎంపీటీసీ ,ఎమ్మెల్యేగా అనేక స్థాయిలో ప్రజా జీవితం లో తుది శ్వాస వరకు పనిచేశారు. మదన్లాల్ కు ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ముదిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మదన్లాల్ అంతిమయాత్రలో పాడె మోసి అంతిమ వీడ్కోలు పలికారు. వారితో పాటుగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణరావు , ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, రాష్ట్రస్థాయి నాయకులు , అంతిమయాత్రలో పాల్గొన్నారు. తండ్రిమదన్లాల్ చితికి ఆయన కుమారుడు మృగెందర్లాల్ తలకరివి పెట్టి అంతిమ సంస్కారాలు నిర్వహించారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,అధికార పార్టీ నేతలతో పాటు బిఆర్ ఎస్, సిపిఎం,సిపిఐ,బిజెపి,న్యూ డెమోక్రసీ నేతలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.అంత్యక్రియల సమయంలో ఆయన కుటుంబ సభ్యులు బంధువులతో పాటు అభిమానులు,కార్యకర్తలు కన్నీటి పర్యంతమయ్యారు.

# ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళలచే షీ రాక్స్ సెంటర్ల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మహిళల ఆర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ జిరాక్స్ సెంటర్ల కేటాయింపు**

**రఘునాథ పాలెం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో షీ రాక్స్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



రఘునాథపాలెం మే 28 ప్రభాతవార్త

ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళలచే షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం రఘునాథపాలెం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకం లో మహిళల అర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ గార్లపాటి రమాబాయి కి మంజూరైన షీ రాక్స్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ, దివ్యాంగులకు ఉపాధి కల్పించేలా షీ రాక్స్ పేరిట ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్ తో కూడిన జిరాక్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని, ఇందులో భాగంగా రఘునాథ పాలెం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద షీ రాక్స్ సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద జిరాక్స్ షాపు కు మంచి డిమాండ్ ఉందని, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉపాధి పొందే అవకాశం ఉందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, స్కానింగ్, నామినేషన్ వంటి సౌకర్యాలతో భవిష్యత్తులో విస్తరణకు కూడా అవకాశం ఉంటుందని అన్నారు.సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద దివ్యాంగులైన మహిళలకు ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ముందుగా దివ్యాంగులకు కేటాయించి జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా మహిళలకు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో షీ రాక్స్ సెంటర్ లను కేటాయిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, రఘునాథ పాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగింది

**- కలెక్టర్ సతీమణికి సర్కార్ ఆస్పత్రిలో కాన్పు**

**- అభినందనలు తెలిపిన తాళ్లూరి హరిబాబు**

కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:

ఇన్ని రోజులు ప్రభుత్వ ఆస్పత్రులు అంటే కేవలం పేదవారే వెళ్లి చూపించుకునే వారని... అసలు డాక్టర్లు ఉండరు... సిబ్బంది పట్టించుకోరు... మందులు, సరైన సౌకర్యాలు కూడా ఉండవని అపోహ పడ్డ ప్రజలకు నమ్మకం కలిగేలా జిల్లా కలెక్టర్ నిరూపించారని అరోరా స్కూలాఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి హరిబాబు అన్నారు. జిల్లా బాస్ కార్పోరేట్ ఆస్పత్రిలో తన భార్యకు కాన్పు చేయించే అవకాశం ఉన్నా కానీ పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో తన భార్యకు కాన్పు చేయించి అందరి ప్రశంసలు అందుకున్నారన్నారు. వైద్యుల సంరక్షణలో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తునార్నరనే విషయాన్ని ఇప్పుడు జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా తెలిసిపోయిందని అన్నారు. తన సతీమణికి కార్పోరేట్‌స్థాయి వైద్యాన్ని కాదని ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు జరిపించడంపై కలెక్టర్ తీసుకున్న నిర్ణయంపై



సర్వత్రా అభినందనలు వ్యక్త్యమవుతున్నాయి. ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం కలిగించడానికే కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారని పలువురు చర్చించుకుంటున్నారన్నారు. గతంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన ఆకునూరి మురళి గర్భిణీతో ఉన్న తన కుమార్తెను ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారని, అక్కడి వైద్య సిబ్బంది దిగ్విజయంగా వైద్య సేవలు అందించి శభాష్ అనిపించుకున్నారన్నారు. అప్పట్లో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైందన్నారు. వైద్య సిబ్బంది సహజ సిద్ధ, ప్రశాంతమైన కానునడువ ద్వారా సేవలందించడం సామాన్య ప్రజలకు భరోసా కల్పించినట్లైందన్నారు.

## మదన్ లాల్ కు ఘన నివాళులు : శెట్టి రంగారావు

రఘునాథపాలెం మే 28 ప్రభాత వార్త



వైరా నియోజకవర్గ మాజీ ఎమ్ ఎల్ ఏ బానోతు మదన్ లాల్ ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు మరియు మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి శెట్టి రంగారావు బుధవారం ఒక ప్రకటనలు వ్యక్తం చేశారు ఆయన పార్టీకి దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అందరిని ఆప్యాయంగా అన్న అని పిలుస్తూ తలలో నాలుకల వుండేవాడిని,కుటుంబం మెత్తం ఉన్నత విద్యను అభ్యసించి మంచి హోదాలలో స్థిరపడినారని ఈ మధ్య కాలంలోనే తన తమ్ముడిని కోల్పోయిన సంగతి ఆయన గుర్తు చేసుకున్నారు. ఏది ఏమైనా మదన్ లాల్ మరణం చాలా విచారకరమని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేసారు.. మదన్ లాల్ కి సంతాపం తెసియచేసిన వారిలో సిపిఎమ్ మహిళా నాయకురాలు జి శ్రీదేవి, కొల్లిపాక మల్లయ్య, లింగాల తిరుపతి, ఆకుల సురేష్ తదితరులు వున్నారు..

# వేడుకగా మేరీ మాత శోభాయాత్ర.



ఖమ్మం కల్చరల్,మే28 ప్రభాత వార్త:

పాలేరు లోని అద్భుతాల మేరీమాత పుణ్యక్షేత్రంలో ప్రథమ వార్షికోత్సవ సంబురాలలో భాగంగా బుధవారం మేరీ మాత శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. పాలేరు పుణ్యక్షేత్రం విచారణ గురువు ఫాదర్ కొమ్ము ఆంటోనీ పర్యవేక్షణలో జరిగిన మేరీ మాత శోభాయాత్ర పాలేరు పుణ్యక్షేత్రం నుంచి పాలేరు పురవీధులలో ఉత్సాహంగా నిర్వహించారు. కొవ్వొత్తులు చేత పట్టిన విశ్వాసులు కీర్తనలతో , హారతులతో శోభాయాత్రలో పాల్గొన్నారు. శోభాయాత్ర తమ ఇంటి ముందుకు రాగానే భక్తులు హారతులు ఇచ్చి మేరీ మాత దీవెనలు పొందారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఈ శోభాయాత్రలో పాల్గొని పునీతులయ్యారు. అనంతరం అద్భుతాల మేరీ మాత పుణ్యక్షేత్రంలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో ఫాదర్ లుకాస్, ఫాదర్ జయరాజు, ఫాదర్ కొమ్ము ఆంటోనీ దైవ సందేశాలను అందించారు. ఈ సందర్భంగా ఫాదర్ లుకాస్ మాట్లాడుతూ కరుణామయుడైన ఏసుప్రభుకు జన్మనిచ్చిన మేరీ మాత పునీతురాలై సర్వ మానవాళికి దీవెనలు అందించారని పేర్కొన్నారు. పాలేరు పుణ్యక్షేత్రం ఆసియా ఖండంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందడం పాలేరు ఖ్యాతి దశ దిశలా ఇనుమడింప చేసినట్లు అయిందని తెలిపారు. ఫాదర్ కొమ్ము ఆంటోనీ మాట్లాడుతూ ఈనెల 30 వ తేదీన జరిగే వేడుకలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మేత్రాసనం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని దివ్య బలి పూజలో దైవ సందేశాన్ని అందిస్తారని తెలిపారు.

## నయనానందకరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్‌వో

కొత్తగూడెం, మే 28 - ప్రభాతవార్త:



కొత్తగూడెంలో ప్రైవేట్ ఆసుపత్రులను డాక్టర్ ఎస్. విజయలక్ష్మి తనిఖీ చేస్తున్నా రు. బుధవారం క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం ఆసుపత్రి ప్రమాణాలను పాటించేలా చూసుకోవడానికి డాక్టర్ ఎస్. విజయలక్ష్మి ప్రైవేట్ ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సందర్శన సందర్భంగా, చట్టం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఆసుపత్రి ప్రమాణాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు.రోగులు, సిబ్బంది మరియు సందర్శకుల భద్రతను నిర్ధారించడానికి అన్ని ఆసుపత్రులు అగ్నిమాపక భద్రతా చర్యలతో పూర్తిగా సన్నద్ధం కావాల్సిన అవసరాన్ని డాక్టర్ విజయలక్ష్మి హైలైట్ చేశారు. నిబంధనల ప్రకారం నిర్దేశించిన సమయంలోపు అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు ఫారమ్ సీ ను సమర్పించాలని కూడా ఆమె నొక్కి చెప్పారు.తనిఖీ సమయంలో డాక్టర్ విజయలక్ష్మితో పాటు ఎండీ ఫైజ్మోహియుద్దీన్, సోమ్లా నాయక్, సీహెచ్‌వో (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్) ఉన్నారు.

# ఈశ్రమ ఇన్సూరెన్స్ పథకంలో సభ్యత్వం నమోదు చేసుకోవాలి

**- మణుగూరు సహాయకార్మిక అధికారి బీఎన్.రాజు**



మణుగూరు, ప్రభాతవార్త, మే28ః

పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు మండలాల్లో, కొత్తగూడెం నియోజకవర్గంలోని పాల్వంచ మండలాల్లో అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న గిగ్ కార్మికులు ఈశ్రమ ఇన్సూరెన్స్ పథకంలో సభ్యత్వం నమోదుచేసుకోవాలని మణుగూరు సహాయకార్మిక అధికారి బీఎన్.రాజు తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఆయా మండలాల్లో జుమాటో, స్విగ్గీ, ఫ్లిప్‌కార్ట్, ఈకార్ట్ కొరియర్‌బాయ్స్, ఫుడ్‌డెలివరీ బాయ్స్, టెక్నీషియన్లు, మీషో వర్క్స్, కాంమ్ ఎక్స్‌ప్రెస్, అమేజాన్ తదితర సంస్థల్లో పనిచేస్తున్న గిగ్ వర్కర్స్ అందరూ ఈ నెల 31వ తేదీలోపు తమ దగ్గరలో ఉన్న కామన్‌సర్వీస్‌సెంటర్(సీఎస్‌సీ), మీసేవా సెంటర్లలో తమ ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, పాస్‌బుక్, సెల్‌ఫోన్ నెంబర్‌తో సభ్యత్వనమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకంలో చేరేందుకు 18సంవత్సరాల నుంచి 59సంవత్సరాలలోపు వయస్సు వారు అర్హులని, ఆయా సంస్థల యజమానులు తమ వద్ద పనిచేస్తున్న కార్మికులందరూ ఈశ్రమ్ నమోదుచేసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు.




# మణుగూరు ఏరియాలో చోరీలను అరికట్టాలి

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజుకు సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, మే 28 ః




సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వరుస చోరీలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, పీవీకాలనీలో పోలీస్‌కంట్రోల్‌రూమ్‌ను పునరుద్ధరించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. మణుగూరు ఏరియా పీవీకాలనీలో పోలీస్‌పెట్రోలింగ్ ప్రతిరోజు నిర్వహించాలని, ఇటీవల విలువైన వస్తువులు, నగదు, బంగారం కోల్పోయిన సింగరేణి ఉద్యోగుల సొత్తును రికవరీచేసి బాధితులకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

మణుగూరు, ప్రభాతవార్త, మే28 ః



మణుగూరు మండలం సాంబాయిగూడెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో పదవ తరగతి చదివిన 2001-02 బ్యాచ్ విద్యార్థులు బుధవారం ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అందరూ ఒకే వేధికపై కలుసుకొని తమ పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులు డాక్టర్ షేక్ మీరాహుస్సేన్, ఎన్.సత్యనారాయణ, ఎస్.శ్రీను, ఆర్.శ్రీను, షేక్ షాబుద్దీన్, శుద్ధపల్లి చెన్నారెడ్డిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె.దీపక్, ఎండీ.శంషుద్దీన్, డి.వీరభద్రం, పులిగిల్ల అశోక్, కె.నరేష్, టి.నవీన్, బి.సంజీవ, పి.సాయిబాబు, జయసాయిబాబు, వరప్రసాద్, ఎస్కె ఖలీల్, ఎస్కే.రఫీ, కృష్ణకుమారి, సరిత, ఏ.సతీష్, జి.నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ రైల్వేలైన్ నిర్వాసితులకు చెక్కులు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, మే28 ః



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు భద్రాద్రి థర్మల్ పవర్‌స్టేషన్(బీటీపీఎస్) రైల్వే ట్రాక్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన 24మంది నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్నరూ.1.32కోట్ల విలువగల చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, తరుణ్‌రెడ్డి, శివసైదులు, సౌజన్య, సతీష్, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు సీఐగా బాధ్యతలు చేపట్టిన నాగబాబు

మణుగూరు, ప్రభాతవార్త, మే28 ః




మణుగూరు పోలీస్‌స్టేషన్ సీఐగా పాటి నాగబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం మణుగూరు డీఎస్పీ వి.రవీంద్ర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ నాగబాబుకు మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి జాగృతి మణుగూరు ఏరియా కోఆర్డినేటర్‌గా ఆజ్మీరా అశోక్‌కుమార్

మణుగూరు, ప్రభాతవార్త, మే28 ః



సింగరేణి జాగృతి మణుగూరు ఏరియా కోఆర్డినేటర్‌గా ఆజ్మీరా అశోక్ కుమార్‌ను నియమించారు. ఇటీవల హైదరాబాద్‌లో తెలంగాణ జాగృతి రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నూతనంగా ఆవిర్భవించిన సింగరేణి జాగృతి మణుగూరు ఏరియా కోఆర్డినేటర్‌గా నియమించారని ఆయన బుధవారం తెలిపారు. తనపై నమ్మకంతో కోఆర్డినేటర్‌గా నియమించినగ గౌరవఅధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మణుగూరు సీఐని కలిసిన టీబీజీకేస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, మే28 ః



మణుగూరు పోలీస్‌స్టేషన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన పాటి నాగబాబును తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు పవన్‌కుమార్, వినయ్‌కుమార్, ముఖేష్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, రమేష్, శ్రీనివాస్, శ్రావణ్, రాజేష్, రమేష్‌బాబు, రఫీ, ధర్మానందరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**- గిజూరినీ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి**

పినపాక, మే 28 ప్రభాతవార్త:



షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నో దశాబ్దాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలందిస్తూ ప్రజల సమస్యలను వెలికి తీసే విలేకరుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (గిజూరినీ) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం పినపాక మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్‌లో జరిగిన గిజూరినీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ "జర్నలిస్టులు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉంటారు. అయినప్పటికీ వారికి కనీస అవసరాలు, ఉనికికి అవసరమైన సౌకర్యాల్లేవు. ముఖ్యంగా షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించాలి. వీరి జీవన భద్రత కోసం యూనియన్ పోరాడుతుంది," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలకు చెందిన విలేకరులకు సభ్యత్వ ధ్రువపత్రాలు అందజేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి. రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయిసంపత్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ పుష్ప గిరి, టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు తూనాటి నరసింహారావు, వెంకటరమణ, గుండు నరసింహామూర్తి పాల్గొన్నారు.అలాగే, సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొంపెల్లి సంతోష్, కార్యదర్శి రాజశేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత జోష్‌గా మార్చారు.ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని విలేకరుల సంక్షేమానికి అంకితమైన గిజూరినీ అనేక అంశాలను ప్రస్తావించి, ఏజెన్సీ ప్రాంతాల్లో మీడియా వర్గాలకు రావలసిన గుర్తింపుపై ప్రభుత్వాన్ని కోరింది. కార్యక్రమం నూతన శక్తిని, ఉత్తేజాన్ని అందించినదిగా పాల్గొన్న జర్నలిస్టులు అభిప్రాయపడారు.

# ఐదు డిఏలు, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**ఇల్లెందు అర్బన్, మే 28, ప్రభాతవార్త:**

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగులకు నగదురహిత వైద్యాన్ని అందించాలి టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. ఇల్లందు టి పి టి ఎఫ్ కార్యాలయంలో భూక్య వెంకట్రామ్ అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్త కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేబోయిన తిరుపతి హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తల సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నే బోయినతిరుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయులకు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయుల బిల్లులు చెల్లించకపోవడం పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను ఉపాధ్యాయుల వివిధ రకాల జీపిఎఫ్, సరెండర్ లీవ్ ,టిఎస్జిఎల్ఐ ,సప్లమెంటరీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రిటైర్డ్ ఉపాధ్యాయుల పెన్షనరీ ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని అందించాలని సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పునః ప్రారంభంలోపే వివిధ యాజమాన్యాల లో పనిచేస్తున్న టీచర్లకు ప్రమోషన్లు బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ పరిధిలో పనిచేస్తున్న ఆశ్రమ పాఠశాల పండిట్ పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి పదోన్నతి కల్పించాలని కోరారు.ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక తరగతులను




అనుసంధానం చేసి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేయాలని ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించి అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల మరియు పర్యవేక్షణ అధికారుల పోస్టులను వెంటనే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఇప్పటికే తెలంగాణ ఎంప్లాయిస్ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేసిన కార్యాచరణలో భాగంగా జూన్ 9న మహా ధర్నాను హైదరాబాదు ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తామని తెలిపారు ధర్నా విజయవంతానికి ఉపాధ్యాయులు ఉద్యోగులు పెన్షనర్లు అధిక సంఖ్యలో కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి పాయం సర్వేశ్వరరావు సీనియర్ నాయకులు గుమ్మడి సమ్మయ్య, ఎం ఆంథోనీ, లకావత్ కిషన్ ,బి.దేవేందర్,ఇమ్మానియేల్ కె.మోహన్ బాబు, బి.రాజారత్నం, బి.జగన్, బి.రాములు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఏఐటీయూసీ

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ గుర్తింపు సంఘం ఇల్లందు ఏరియా కార్మికుల సమస్యలపై ప్రతీ నెల జరిగే జీఎం స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కేసీకె లొ యాక్టింగ్ చెస్తున్న ఎక్స్ప్లోజీవ్ క్యారియర్ ప్రమోషన్స్ ఇవ్వాలని, కెఓసి పట్1 ఏరియా లొ కార్మికుల సౌకర్యార్థం వైకిల్ షెడ్ ఏర్పాటు, ఫిట్టర్స్ రూమ్ ల్యాంప్ రూమ్ పై కప్పు రేకులు మార్చాలని. రీడిప్లొయ్మెంట్ మరియు ట్రాన్స్ఫర్స్ పై వివరణ ఇవ్వాలని. (ఎ) 24 సివిల్ ఏరియా రిజర్వాయర్ చుట్టూ కంచె ఏర్పాటు, టాయిలెట్స్ నిర్మించాలి.(బి) బోర్ వేల్స్ వద్ద పంపు ఆపరేటర్లకు ప్రత్యేక రూమ్, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటు చెయాలి. అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో హర్ట్ కు సంబంధించిన ప్రత్యేక మందులు అందుబాటులో ఉంచాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ను ఫస్ట్ ఎయిడ్ రూమ్ లొ అందుబాటులో పెట్టాలని. కాలనీలో అప్రకటిత విద్యుత్ కోతలను నివారించాలి విద్యుత్ కోత వల్ల నైట్ షిఫ్ట్ విధులు ముగించుకొని విశ్రాంతి తీసుకొనే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. జేకెఓసి, కేఓసి, డిపార్ట్మెంట్ సేఫ్టీ కమిటీ లను ఇతర ఏరియాకు విజిట్ చెయించడం వల్ల అక్కడ సేఫ్టీ పై అవగాహన ఏర్పడుతుంది ఇల్లందు ఏరియా అన్ని మైన్స్ మరియు డిపార్ట్మెంట్ లలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు క్రెచ్ మరియు డ్రెస్సింగ్



రూమ్స్ ,టూల్ బాక్స్ లు ఏర్పాటు చేయాలి. ఎస్ పీసి అఫీస్ నందు డ్రింకింగ్ వాటర్ కూలర్ ను ఏర్పాటు చేయాలి మరియు ఎన్1 ప్లేడే విధానాన్ని సక్రమంగా అమలు చేసి అందరికీ సమానంగా ప్లేడే సౌకర్యం కల్పించాలి. జేకే5 ఓసి ఏర్పాటు చేసినప్పు నిర్వాసితులకు ఆర్ అర్ ప్యాకేజీ మరియు ఇతర పరిహారాలు ఇచ్చినట్లుగా ప్రస్తుత నూతన ఓసి పూసపల్లి నిర్వాసితులకు కూడా అన్ని వర్తించేలా చర్యలు తీసుకోనీ పలు డిమాండ్లను పరిష్కరించాలని బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా బొల్లేద్దుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మహిళ ఉద్యోగులకు ఆటల పోటీలు

**ఇల్లెందు అర్బన్, మే 28, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్ సేవాసమితి, కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ లు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి..

**ఇల్లందు టౌన్, మే 28, ప్రభాతవార్త:**

తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ, జయంతి వేడుకలను బుధవారం టిడిపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బుగ్గ వాగు బ్రిడ్జి వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుట్ట ఉపేందర్ యాదవ్, క్లింట్ రోచ్ లు పూలమాలలు వేసి నివాళులర్పించి, కరెంటు ఆఫీస్ సెంటర్ లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చటమే తన జీవిత ఆశయంగా భావించిన అన్న ఎన్టీఆర్ అని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దర్శినికుడిగా కొనసాగాడన్నారు. ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చి, మండల వ్యవస్థతో పాలక రంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లారన్నారు. పక్కా ఇల్లు నిర్మాణంతో పేదలకు అండగా నిలిచి, రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుట్ట అరుణ యాదవ్, తోలం వెంకటస్వామి, గుర్కా మొగిలి, నూతనపాటి వెంకటేశ్వర్లు, కొత్వాల శ్రీనివాస్, తోటకూరి ప్రేమ్, అనిల్, శ్రీనివాస్, సురేష్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఇల్లందు, అర్బన్, మే 28, ప్రభాతవార్త :**



ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బుగ్గవాగు బ్రిడ్జి వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ మాట్లాడుతూ యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్ అన్నారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి, మండల వ్యవస్థతో ప్రజల వద్దకు పాలన, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి తెలుగు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలనే సంకల్పమే ఎన్టీఆర్ ది అన్నారు. చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదని, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాలముల బాలకృష్ణ దేశావత్ శ్రీహరి, సీనియర్ నాయకులు శ్యామ్ తివారి, కారు నరసన్న, అయ్యోరి నాగరాజు, సల్మాన్ రాజ్, దగ్గుల లింగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఇల్లెందు అర్బన్, మే 28, ప్రభాతవార్త:**



హమాలీ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు అనుబంధ తెలంగాణ హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి డిమాండ్ చేశారు. బుధవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో పందిర్లపల్లి వీరన్న అధ్యక్షతన జరిగిన ఐ ఎఫ్ టి యు అనుబంధ రెండు హమాలీ యూనియన్ల జిల్లా స్థాయి విలీన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులు నడుము నొప్పులు,కాళ్ల నొప్పులు,ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కీలకమైన రంగంలో పనిచేస్తున్న వీరికి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా నూతనకార్యవర్గం ఎన్ని కతెలంగాణ హమాలీ మిల్ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా పందిర్లపల్లి వీరన్న,ఉపాధ్యక్షులుగా బి. మంచా,ప్రధాన కార్యదర్శిగా యాసారపు వెంకన్న,సహాయ కార్యదర్శిగా కొప్పుల శ్రీనివాస్,కోశాధికారిగా మేఖల వినోద్ లతో పాటు మరో 10మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర సహాయకార్యదర్శి ఎండి.రాసుద్దీన్,రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు,హమాలీ యూనియన్ జిల్లా నాయకులు గద్దం నాగేష్, బొర్ర భిక్షం,బి.కిషన్, చేబోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

పినపాక ప్రభాతవార్త, మే 28:



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని జానంపేట గ్రామంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద అయన జయంతిని సందడిగా జరుపుకున్నారు. అనంతరం టిడిపి మండల మాజీ కార్యదర్శి ధర్మరాజుల శంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఇప్పటికీ తెలుగు ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్నారన్నారు.అన్ని దేవతా రూపాల్లోనూ ఆయనే ఉన్నారన్నారు. రాజకీయ నాయకుడుగా పేదల పెన్నిధిగా నిలిచారని అనేక సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పుత్తూరు శ్రీనివాస్, సీనియర్ నాయకులు వెంకన్న చౌదరి,ప్రతాపరెడ్డి, దశరథం, శ్రీరామ్, శ్రీకాంత్, రామారావు, అభిమానులు పాల్గొన్నారు.

## యువ వికాసం ఎంపికలకు సిబిల్ స్కోర్‌తో సంబంధం లేదు

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం**

పినపాక ప్రభాతవార్త, మే 28:



రాజీవ్ యువ వికాసం పథకం ఎంపికలో లబ్ధిదారుల సిబిల్ స్కోర్ కు ఎటువంటి సంబంధం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారని,అయినా కావాలని ప్రతిపక్ష నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామనాథం మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం అయన మాట్లాడారు. నిరుద్యోగ యువత కు వరంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి అమలు చేస్తామని తెలిపారు. ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోర్ చూస్తారని ప్రతిపక్ష నాయకులు కొన్ని సామాజిక మాధ్యమాలలో దుష్ప్రచారం జరుగుతోందన్నారు.ఇటువంటి ప్రచారాలను నిరుద్యోగులు, యువత నమ్మవద్దని సూచించారు. లబ్ధిదారుల ఎంపికకు సిబిల్ స్కోర్, ట్రాక్ రికార్డు,రికవరీ లాంటి అంశాలను అధికారులు పరిగణనలోకి తీసుకోరని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసిందని అయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కొండేరు సాంబ, కోరస కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టి రామరావు జయంతి వేడుకలు

నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్తః

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్ధాపకుడు ఎన్‌టి రామరావు జయంతి వేడుకలను బుధవారం నేలకొండపల్లి నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్ధానిక పిఎస్సార్ సెంటర్ నందు టిడిపి జండాను ఎగురవేసి, స్వర్గీయ ఎన్‌టి రామారావు చిత్రపటంకు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పులిహార పంపిణీ చేసారు. అలాగే, గువ్వలగూడెం గ్రామంలో స్వర్గీయ ఎన్‌టి రామరావు జయంతి వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ టిడిపి కమిటి అధ్యక్షుడు అక్కినేని నాగేశ్వరరావు, కార్యదర్శి వీసం శ్రీనివాసరావు, గువ్వలగూడెం గ్రామ టిడిపి కమిటి అధ్యక్షుడు కోలేటి మస్తాన్‌రావు, టిడిపి నాయకులు గోగినేని వెంకట సీతారామారావు, కొర్లకుంట కిరణ్, మాతంగి రమేష్, సీతయ్య, గుండు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

దమ్మపేట, మే 28 ప్రభాతవార్త:



మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నందమూరి తారక రామారావు102 వ జయంతి వేడుకలను మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలోని ముష్టిబండ గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి ఎన్‌టిర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎండి వలీపాషా, సొసైటీ మాజీ వైచెర్మన్ రావు జోగేశ్వరరావు, చిలుకుబత్తుల ఆంజనేయులు, పల్లెల గాంధీ, కూకలకుంట కోనయ్య, కుకలకుంట సురేష్, నందమూరి సూర్యరావు, నందమూరి నాగు, చందా సుబ్బారావు, కూకలకుంట మాధవరావు, జోనుబోయిన శ్రీనివాసరావు, ఎలమర్తి కిషోర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నాగుపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 102 వ జయంతి సందర్భంగా నాగుపల్లి సెంటర్‌లో జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ రాము. కార్యదర్శులు వెంపటి చెన్నారావు. వట్టి రమేష్, నాగుపల్లి గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు కందిమల్ల శ్రీనివాసరావు, పుష్పారావు,శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ మాధవాచారి, వెంకటేశ్వరరావు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పత్రాలు పంపిణీ

దమ్మపేట, మే 28 ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాచూరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు బుధవారం మంజూరి పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు లబ్దిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరాముల ప్రసాద్, బుద్దే కోటేశ్వరావు, దిశ కమిటి సభ్యురాలు సొంగ ఏసుమణి, మాజీ ఎంపిటిసి నాయుడు శ్రీనివాసరావు, ఆళ్ళ వెంకటేశ్వరావు, తిరువీధుల జేమ్స్, రాయల పుల్లారావు, ఇందిరమ్మ కమిటి సభ్యులు, ఇతర నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు నివాళి అర్పించిన మంత్రి తుమ్మల

దమ్మపేట, మే 28 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దివంగత మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావుకు ఘన నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ జయంతి పురస్కరించుకొని తుమ్మల మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం ఎన్‌టిఆర్ అని ఒక సామాన్య వ్యక్తిగా ప్రారంభం అయిన ఆయన ప్రయాణం ఒక మహాశక్తిగా మారిందని అన్నారు. సినీ నటుడిగా ఉన్నప్పుడు ప్రజల కష్టాల్లో ఉంటే జోలె పట్టి ఆదర్శంగా నిలిచారని ప్రజా నాయకుడిగా పేద ప్రజల ఆకలి తీర్చే సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేశారన్నారు. సమాజమే దేవాయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని నిత్య శ్వాసగా చేసుకొని ప్రజల గుండెల్లో దేవుడిగా నిలిచారన్నారు. ఆయన ప్రతీ అడుగు నేటి తరానికి మార్గదర్శి అని తుమ్మల పేర్కొన్నారు.




## విత్తన దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు

అశ్వారావుపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలో బుధవారం పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన దుకాణాల తనిఖీలు చేయడం జరిగింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాబోతున్న తరుణం లో రైతులు విత్తనాలు కొనుగోలు చేయుటకు పెద్ద ఎత్తున్న సన్నద్ధమవుతున్న సమయం లో నకిలీ విత్తనాలకు తావివ్వకుండా పతిష్ట చర్యల్లో భాగంగా అశ్వారావుపేట లోని మన గ్రోమోర్ సెంటర్ లో పత్తి, మొక్కజొన్న విత్తనాల స్టాక్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. రైతు సోదరులు తప్పనిసరిగా వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలని, ఎవరైనా నకిలీ విత్తనాలు లేదా అధిక ధరలకు అమ్మడం వంటి అక్రమాలకు పాల్పడితే పీడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐతో పాటు ఎస్ఐ అఖిల, వ్యవసాయ శాఖ ఏవో శివరాం ప్రసాద్, ఏఈఓ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండరెడ్ల సంక్షేమానికి కృషి

**- భద్రాచలం ఐటిడిఎ పిఓ రాహుల్**



అశ్వారావుపేట రూరల్, మే 28 ప్రభాతవార్త:

మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు తప్పనిసరిగా మౌలిక వసతులు కల్పించి వారి సంక్షేమానికి కృషి చేస్తానని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. బుధవారం అశ్వారావుపేట మండలం తిరుమల కుంట గ్రామంలో కొండ రెడ్ల గిరిజనులను కలిసి వారికి కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా పీఎం జన్మన్ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని, సొంత స్థలము ఉన్న కొండరెడ్ల కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం కింద ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని అన్నారు. నిరుద్యోగ్యులైన కొండ రెడ్ల గిరిజన యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవచని అన్నారు. కొండరెడ్ల విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా గురుకులంలో ఆశ్రమ పాఠశాలలో సీట్లు ఇప్పిస్తామని, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం కాలేజీ ఫీజు లేదా ల్యాప్‌టాప్ అందిస్తామని అన్నారు. మొదటి సంవత్సరం బీటెక్ చదువుతున్న ధనలక్ష్మికి సోమవారం నాడు లాప్టాప్ ఐటీడీఏ ద్వారా అందిస్తామని, నిరుద్యోగ్యులైన యువతి, యువకులు తప్పనిసరిగా జాబ్ మేళాలో పాల్గొని ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. తిరుమల కుంట గ్రామములో మంచినీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కమ్యూనిటీ హాల్ కావాలని గ్రామస్తులు కోరగా ఏ ఈ ల ద్వారా సర్వే చేయించి దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయించి తప్పనిసరిగా గ్రామస్తులు కోరిన విధంగా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, అశ్వారావుపేట ఎంపీడీవో ప్రవీణ్, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ మదన్, తిరుమల కుంట పంచాయతీ సెక్రెటరీ కార్తీక్, పాతరెడ్డిగూడెం వినాయకపురం పంచాయతీ సెక్రెటరీ సందీప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి



వైరా,మే28,ప్రభాతవార్త: వైరాలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు, మాజీ వైరా నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, సురేందర్ ఆధ్వరనయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మందలపూడి మధుసూదన్‌రావు, కాంతారావు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. అనంతరం ర్యాలీగా నిర్వహించి ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైరా మండల అధ్యక్షులు కిలారు సురేందర్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ తెలుగు ఆత్మగౌరవం పట్ల తెలుగుజాతి ప్రపంచ కుటుంబంలో సృష్టించిన మహానీయుడు, తెలుగుదేశం పార్టీ ఎన్నటికి నిలిచి ఉండేవిధంగా చేశారన్నారు. చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎన్‌డిఏ తెలంగాణలో పాగా వేస్తుందని అధికారం వస్తుందని, కావున వచ్చే ఎన్నికల్లో మన సొంతం అవుతాయని ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండి పోరాటం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి గుండ్ల నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షులు పత్తిపాటి సురేష్, స్రవంతి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో డ్రైనేజీల్లో సీల్ట్ తొలగింపు

వైరా,మే28,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12,13 వార్డుల్లో డ్రైనేజీ సమస్యలపై మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు ప్రత్యేక దృష్టి సారించి డ్రైనేజీలు ఉన్న సీల్ట్ తొలగించడం ప్రారంభించారు. అదేవిధంగా డ్రైన్‌లు ఆక్రమించుకున్న వాటిని కూడా తొలగించారు. ఈ సందర్భంగా కమీషనర్ చింతా వేణు మాట్లాడుతూ డ్రైన్‌లను ఎవరు ఆక్రమించవద్దని ఆక్రమించడం వలన నీరు పోకుండా నిల్వ ఉండటంతో డ్రైనేజీలు పొంగి రోడ్లపైకి ఎక్కడం జరుగుతుందని ప్రజలు దీనికి సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపాల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగాపురంలో మా ఇంటి మణిదీపం

తల్లాడ, మే 28, ప్రభాతవార్త



మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా మంగాపురం గ్రామంలో ఆడబిడ్డ జన్మించిన కుటుంబాన్ని తల్లిదండ్రులకు మండల ప్రత్యేకాధికారి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్, ఎంపిడిఓ సురేష్ బాబు మాట్లాడుతూ ఆడ పిల్లలు చదివించాలని, తద్వారా ఎదిగి కుటుంబానికి ఆసరాగా నిలుస్తారని, ప్రతి ఒక్కరు ఆడ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ నవ్యశ్రీ, సెక్టార్ సూపర్‌వైజర్ సత్యవతి, రత్నకుమారి, కుమారి, రోజా, వసంత, ప్రమీల, అనూష, పరశురాం, జయమ్మ తదితరులు ఆశీర్వదించారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

తల్లాడ, మే 28, ప్రభాతవార్త



దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా స్థానిక టిడిపి స్థూపం వద్ద టిడిపి జెండాను అవిష్కరించిన అనంతరం టిడిపి సీనియర్ నాయకులు నాసగోని సురేష్‌బాబు కేక్ కట్ చేశారు. పార్టీ జెండాను సరికొండ శ్రీనివాసరాజు ఆవిష్కరించగా ఈ సందర్భంగా నాయకులు నాసగోని సురేష్‌బాబు, శ్రీనివాసరాజు, రావూరి రవి ప్రసాద్, కొమ్మినేని రాము మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతి కోసం రామారావు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి కొత్తగుండ్ల వెంకటేశ్వరరావు, నున్నా శ్రీనివాసరావు, కొమ్మినేని నరసింహారావు, పెరిక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఎస్సై, కానిస్టేబుల్‌కు సన్మానం

తల్లాడ, మే 28, ప్రభాతవార్త



బదిలీ అయిన తల్లాడ ఎస్సై కొండలరావు, కానిస్టేబుల్ బాలాజీకు బిజేపి నాయకులు ఆపతి వెంకట రామారావు, గాదె కృష్ణారావులు సన్మానించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల విషయంలో పోలీస్‌లు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెరిక కిరణ్, షేక్ జమాల్, దగ్గుల వెంకటరెడ్డి, సిబ్బంది కృష్ణ, నాగబాబు పాల్గొన్నారు.

# మదన్ లాల్ మృతి తీరని లోటు

## - నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి



కామేపల్లి, మే 28 ప్రభాతవార్త: వైరా మా జీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మృతి తీరని లోటని వారి సేవలు మరువలేని వని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ స భ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండలం ఇర్లపూడి గ్రామంలోని వారి నివాస గృ హంలో మదన్ లాల్ పార్థివ దేహం పై పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మదన్ లాల్ మృతి పట్ల తీవ్ర సంతాపా న్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురా లు బానోత్ సుజాత మంగీలాల్,కామేపల్లి మండల అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధని యాకుల హనుమంతరావు,మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ మాలోత్ సరి రామ్ నాయక్,కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యానా రాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ వేణు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# తల్లాడ ఎస్సైగా ఎన్. వెంకట కృష్ణ బాధ్యతలు స్వీకరణ

తల్లాడ, మే 28, ప్రభాతవార్త



తల్లాడ ఎస్సైగా ఎన్. వెంకట కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఎస్సైగా పనిచేసిన బి. కొండలరావు ఖమ్మం త్రి టౌన్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. బుధవారం ఎస్సై కొండలరావు నుండి నూతన ఎస్సై వెంకట కృష్ణ బాధ్యతలు స్వీకరించారు. రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణపై ఎస్సై కొండలరావును వివరాలు అడిగినట్లు తెలిసింది. తల్లాడ మండలంలో ఇటీవల కాలంలో గంజాయి సేవించే వారి సంఖ్య ఉధృతంగా పెరడటంతో పాటు తల్లాడలోని నాలుగైదు ప్రదేశాల వద్ద గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా యువత నేరుగా గంజాయి సేవించకుండా సిగరెట్ల ద్వారా గంజాయి సేవిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా యువత గంజాయికి అలవాటు పడి, కుటుంబాలకు దూరమౌతోండగా, మరి కొందరు అప్పుల పాలై కుటుంబాలకు దూరమౌతోన్న నేపథ్యంలో నూతన ఎస్సై గంజాయి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇదిలా ఉండగా అధికార పార్టీలో ఏ గ్రామంలో చూసినా మూడు గ్రూప్‌లు ఉండగా, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వారిపై ఏ విధంగా వ్యవహరిస్తారో వేచి చూడాల్సి ఉంది. మండలంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, సిపిఎం, బిజేపి పార్టీలున్నాయి.

# న్యూలిటిల్ ఫ్లవర్‌లో ఎన్‌సిసి సైనిక శిక్షణ

వైరా,మే28,ప్రభాతవార్త: వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ సీనియర్ సెకండరీ స్కూల్ నందు ఈ నెల21 నుండి 30 వరకు జరుగుతున్న ఎన్‌సిసి శిక్షణ శిబిరంలో భాగంగా ఎన్‌సిఇస కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్.కె.భద్ర, ఏవో కల్నల్ నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణలో భాగంగా 8వ రోజున యుద్ధ సమయంలో శత్రువులపై ఎలా దాడి చేయాలి. ఎలాంటి సిగ్నల్స్ ద్వారా శుత్రువులను ఎలా మట్టుపెట్టాలి వంటి విషయాలని నేర్పిసూనత ఏఏ సమయాల్లో ఏ రకమైన ఆయుధ సామాగ్రిని ఉపయోగించాలని, ఎన్‌సిసి కాడెట్స్‌కు శిక్షణ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా వైరాలోని వైష్ణవి పాల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. స్వచ్ఛభారత్‌లో భాగంగా న్యూలిటిల్ ఫ్లవర్ క్యాంపస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వెళుతూ క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, యోగా తరగతులు నిర్వహించారు. అంతేకాకుండా ప్రతిరోజు రెండు గంటలు బుద్ధివికాస కార్యక్రమాలు జరుగుతాయని అందులో దేశ రక్షణ విధానాలు భారత చరిత్ర ఎన్‌సిఇస స్థాపన లక్ష్యాలు, సాంఘిక జీవన విధానం, స్వచ్ఛభారత్ వంటి ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంపొందించడం జరుగుతుందని వివరించి కాడెట్‌లలో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, ఏఎన్‌వో థర్డ్ ఆఫీసర్ సిహెచ్.అపురూపాదేవి పాల్గొన్నారు.



# పంటల సాగులో శాస్త్రీయ మెలుకవలు పాటించాలి..

## - రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్



<u>సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త :</u>
రైతులు సాగు చేస్తున్న పంటల విషయంలో శాస్త్రీయ మెలకువలు పాటించినట్లయితే పంటల్లో అధిక దిగుబడులతో పాటు లాభాలు కూడా గడించవచ్చని అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత్ కుమార్ అన్నారు. సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలోని రైతు వేదిక వద్ద అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల వారి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ హేమంత్ కుమార్ పై విధంగా అన్నారు. రైతులు భూసార పరీక్షల ఆధారంగా రసాయన ఎరువులు వాడాలని, యూరియాను ఇతరకాల ఎరువులను తగిన మోతాదులో వాడటం వల్ల సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర ఆదాయాలు పొందవచ్చు అని డాక్టర్ హేమంత్ కుమార్ రైతులకు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతులతో శాస్త్రవేత్తలు మమేకం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని సత్తుపల్లి వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతిసంఘం అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య అన్నారు. భూసార పరీక్షలకు మట్టి నమూనాను ఏ విధంగా సేకరించాలి, ఏ పోషకాలను పంటలకు ఏం మోతాదులో వాడాలి, పంట మార్పిడి విధానం వలన కలిగే ప్రయో ప్రయోజనాలు తదితర విషయాల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎం రాంప్రసాద్ వివరించారు. ఉద్యానవన పంటలు సాగులో రైతులు తీసుకోవలసిన మెలకువలు గురించి వాటి ప్రయోజనాల గురించి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ రమేష్ రైతులకు సూచించారు. విత్తనాలు రసాయనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదులు తీసుకొని భద్రపరుచుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి వై శ్రీనివాసరావు రైతులకు సూచించారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని శ్రీనివాసరావు తెలిపారు. వ్యవసాయ రంగానికి పాడి పరిశ్రమకు విడతయరాన్ని అనుబంధం ఉందని రైతాంగం వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలను కూడా చేపట్టినట్లయితే అధిక లాభాలు పొందవచ్చు అని ఆ పశు సహాయ సంచాలకులు డాక్టర్ ప్రదీప్ పశు వైద్యాధికారి డాక్టర్ శశిదీప్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వేస్తున్న అధికారులు నరేష్ ఆశాజ్యోతి వాసంతి వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతు సోదరులు హాజరైన వారిలో ఉన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు...

## - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట



<u>సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త :</u>
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు 102వ జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్ఎస్ , పార్టీల ఆధ్వర్యంలో బుధవారం వేరువేరుగా వేడుకలు నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్ లో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పాలనలో బడుగు బలహీన వర్గాల ప్రజానీకానికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పాలనలో మహోన్నతమైనటువంటి సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే కొనియాడారు. తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా సాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్.టి.రామారావు అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. ఎమ్మెల్యే తోపాటు ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాది చెన్నారావు పార్టీ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు తోట సుజలా రాణి, మందపాటి పద్మావతి జ్యోతి, పింగళి శామ్యూల్ దూదిపాల రాంబాబు కమలపాషా పలువు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్ టి రామారావు 102 వ జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోట్రు రామారావు ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజకీయ రంగంలోనే కాక సినీ రంగంలో తనదైన శైలిలో నూతన వరవడి సృష్టించిన మహనీయుడు ఎన్టీ రామారావు అని ఆయన పాలనలో ప్రజల కోసం చేసిన సంక్షేమ పథకాలు నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయని పార్టీ నాయకులు పోటు రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా నాయకురాలు పోటు సరస్వతి పార్టీ నాయకులు వినుకొండ రమేష్ తిమ్మిడిరాంబాబు మల్లూరు మోహన్ రాచర్ల చంద్రశేఖర్ రాచర్ల మోహన్ రావు కొంగల చెన్నకేశవ తదితరులు హాజరైన వారిలో ఉన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో.... పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఆయన ప్రజలకు చేసిన ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నేటికీ బడుగు బలహీన వర్గాల ప్రజల్లో చెరగని ముద్ర వేశాయని కూసంపూడిమహేష్ వారన్నారు. ఈ కార్యక్రమంలో. కొత్తూరు ఉమామహేశ్వర రావు వల్లభనేని పవన్ మల్లూరి అంకమ్మరాజు తదితర ఆ పార్టీ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

<u>వేంసూర్, మే 28, ప్రభాతవార్త:</u>



వేంసూరు మండలంలో బుధవారం రోజున తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వేంసూరుతో పాటు లింగపాలెం, భీమవరం, మర్లపాడు, కందుకూరు, భరణి పాడు, అడసర్లపాడు ,కేజీ మల్లెలతో పాటు మిగిలిన గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి భీమవరంలో ఉపాధి హామీ కూలీలకు బిస్కెట్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బొంతు భాస్కరరావు, బిట్ర మధు, షేక్ బోలా, జాబిశెట్టి వెంకట్, మోరంపూడి రవి, సుబ్బారావు, నాని, వంట రాంబాబు, అక్కినేని భాస్కర్ రావు, వడ్లమూడి వేణు, కారుమంచి శ్రీనివాసరావు, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్ రామ్మోహన్ రెడ్డి, బొంతు రవి, మురళి రెడ్డి పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

<u>కల్లూరు, మే 28, ప్రభాతవార్త:</u>



కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ భాగం నీరజ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం చిన్న కోరుకొండి, పోచవరం, చెన్నూరు సొసైటీలలో పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ ప్రారంభించారు. రైతులకు పచ్చిరొట్ట ఎరువుల వల్ల ప్రయోజనాలను, భూసారమును పెంచే విధానాలను గురించి పలువురు రైతులు నాయకులు ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు లక్కినేని కృష్ణ, ఆళ్లకుంట నరసింహారావు, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దారా రంగా (కాంగ్రెస్ రంగ) మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, జిల్లెల్ల కృష్ణారెడ్డి, పోటు అర్జున్ రావు, నల్లగట్ల పుల్లయ్య, బాలశౌరి, నోట్ కృష్ణారెడ్డి, సొసైటీ సీఈఓ లు, కల్లూరు బిరవల్లి శ్రీనివాసరావు, చెన్నూరు దేవరపల్లి మురళీకృష్ణ, చిన్న కోరుకొండి సీఈఓ వేలాద్రి పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త



## హోటల్ రాంబాబు తండ్రిని పరామర్శించిన ఎమ్మెల్యే...

<u>సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త :</u>



సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన అన్నప నేని రాంబాబు (హోటల్ రాంబాబు) తండ్రి అన్నపనేని వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురికాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్వగ్రామమైన గంగారం లోని వారి గృహానికి బుధవారం వెళ్లి పరామర్శించారు. అనారోగ్యానికి గురైన రాంబాబు తండ్రి వెంకటేశ్వరావు గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు తోట సుజలా రాణి గాది చెన్నారావు పింగళి సామేలు ప్రసాద్ కమలపాషా తదితరులు ఉన్నారు.

## సీనియార్టీ అంగన్వాడీ టీచర్లకు పదోన్నతి కల్పించండి...

### - మంత్రి సీతక్క సమీక్షలో సత్తుపల్లి ఎమ్మెల్యే..

<u>సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త :</u>



అంగన్వాడి శాఖలో సుదీర్ఘకాలం నుండి పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు 20 ఏళ్ల పూర్తి అయిన వారికి సూపర్వైజర్ పదోన్నతులు కల్పించాలని సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టరాగమయి దయానంద్ స్త్రీ శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖా మంత్రి సీతక్క ను కోరారు. కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో మంత్రి సీతక్క అధ్యక్షతన నిర్వహించిన రెండు జిల్లాల సమీక్షా సమావేశంలో బుధవారం పాల్గొని ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలోని అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు మంజూరు చేయాలని, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించాలని, చిన్నారులకు వచ్చే పౌష్టికాహారం బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా



తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సమావేశంలో మంత్రిని కోరారు. టీచర్లు, ఆయాలకు ప్రతినెల ఒకటవ తేదీన ఖాతాల్లో వేతనం జమ చేస్తున్నందుకు అంగన్వాడీ టీచర్ల తరఫున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.. అంతేకాకుండా వేసవి సెలవులు కల్పించినందుకు కూడా ఆమె ధన్యవాదాలు తెలిపారు.. అంగన్వాడి శాఖలో గత కొంతకాలం నుంచి ఖాళీగా ఉన్నటువంటి టీచర్, ఆయా ఖాళీలు భర్తీ చేయాలని కోరారు..

### పంట పొలాలకు రోడ్లు ఇవ్వండి..

నియోజకవర్గం లో వ్యవసాయ ఆధారిత గ్రామా లు ఎక్కువగా ఉన్న కారణంగా వ్యవసాయ పొలాల్లోకి వెళ్ళటానికి రహదారులు అవసరం ఉన్న దృష్ట్యా పంచాయతీరాజ్ శాఖ నుంచి పంట పొలాలకు వెళ్లేందుకు గ్రావెల్, మెటల్ రోడ్లు మంజూరు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.. సత్తుపల్లి నియోజకవర్గంలో సి ఆర్ ఆర్ స్కీం కింద నిర్మించిన 25 బీటీ రోడ్లకు రూ.25 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఈ అంశం ఈఎన్సీలో పెండింగ్ ఉందని పరిశీలించి మంజూరు చేయించగలరని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదించిన రూ.20 కోట్ల విలువ చేసే పనులకు శాంక్షన్ ఇవ్వాలని చేశారు.

# అర్హులైన పేదలు అందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూర్

**-ఏఎంసి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**-లబ్దిదారులకు ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన ఏఎంసి ఛైర్మన్**

**నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్తః**

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం మంజూర్ చేస్తున్నదని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులు వేగవంతంగా ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధేశాల మేరకు బుధవారం నేలకొండపల్లి లోని రైతువేదిక నందు కొత్తకొత్తూరు, పైనంపల్లి గ్రామాలకు చెందిన నిరుపేద లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. అలాగే, రాజేశ్వరపురం గ్రామం లోని రైతువేదిక నందు మూటాపురం, అమ్మగూడెం, కోనాయిగూడెం, శంకరగిరితండాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. అంతేకాక, ముజ్జుగూడెం గ్రామం లోని రైతువేదిక నందు అనాసాగరం, ముజ్జుగూడెం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేద ప్రజలు సొంతింటి కల నెరవేరుతున్నదని ఆయన అన్నారు. రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో



ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపిడివో యం.యర్రయ్య, ఆరై అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్‌రావు, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, వల్లాల రాధాకృష్ణ, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల అంజనీ, యడవల్లి నాగరాజు, పెంటమళ్ళ పుల్లమ్మ, ఉసిరికాయల శ్రీనివాసరావు, యడవల్లి సైదులు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, చిలకబత్తిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే, బోదులబండ గ్రామం నందు బుధవారం నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ నాయకులు మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరరావు, కాశయ్య, కట్టెకోల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువు విద్యార్థులకు ఆర్థిక చేయూత..

**- నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10వేలు**

**- చేయూత నిచ్చిన పూర్వ విద్యార్థి రామారావు..**

**- విద్యార్థులను అభినందించిన కూసుమంచి తహసీల్దార్ రవికుమార్**



**కూసుమంచి, మే 28 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం, జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలలో ఇటీవలే విడుదల చేసిన పదోతరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన నలుగురు పేద విద్యార్థులకు జీళ్ళచెరువు గ్రామానికి చెందిన సువర్ణకంటి రామారావు ఆర్థిక చేయూతనందించారు. ఆ డబ్బులను కూసుమంచి తహసీల్దార్ వీ రవికుమార్ చేతుల మీదుగా బుధవారం అందజేశారు. పదోతరగతి ఫలితాల్లో 10గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులు పై చదువుల కోసం సహాయం చేయాలని సీనియర్ జర్నలిస్ట్, కూసుమంచి మండల జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెండ్ర అంజయ్య సహాయం కోరగా తక్షణమే స్పందించిన పూర్వ విద్యార్థి, అమెరికాలో జాబ్ చేస్తున్న సువర్ణకంటి రామారావు వారి తండ్రి సువర్ణకంటి శంకర్ జ్ఞాపకార్థంగా విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రూ.10వేల చొప్పున మొత్తం రూ.40వేలు సహాయం అందించారు. బుధవారం కూసుమంచి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ వీ రవి కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు నగదు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ విద్యార్థులతో మాట్లాడారు. వారి లక్ష్యం గురించి అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ ఎలా ఉండాలి, ఎలా చదువుకోవాలనే విషయంపై సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో నిరుపేద విద్యార్థులను గుర్తించి వారి పై చదువుల కోసం ఆర్థిక చేయూతను అందించడం గొప్ప విషయమని, గొప్ప మనుసు ఉండాలని అన్నారు. విద్యార్థులకు సాయం అందించిన రామారావును, వారి చేత సహాయం అందించేందుకు ప్రయత్నం చేసిన పెండ్ర అంజయ్యలను అభినందించారు. పెండ్ర అంజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థికి సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఎంతో మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, సువర్ణకంటి లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్, ఉపాధ్యాయులు కారుమంచి కృష్ణయ్య, పాగోలు సన్నిరాజా, విద్యార్థుల తల్లిదండ్రులు మల్సూరు, రమేష్, వెంకన్న, వీరబాబు, అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో నమోదును పెంచాలి

**- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్**



**కూసుమంచి, మే 28 (ప్రభాతవార్త) :**

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టీఎస్ యూటీఎఫ్ అధ్యక్షులు షేక్ రంజాన్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ప్రచార జాతను ప్రారంభించారు. ఈ జాతా బుధవారం కూసుమంచి మండలంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు, చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. ఈ ప్రచార జాతాలో సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్. రంజాన్, జిల్లా కార్యదర్శులు మండవ నర్సయ్య, షేర్. ఉద్దండ్ షరీఫ్, తిరుమలాయపాలెం అధ్యక్షులు కేశ్య, సతీష్, రాంబాబు, రంగమ్మ, సిరంజిత, తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధిలో కొలతలు లేకుండా రూ.600లు కూలీ ఇవ్వాలి

**-జిల్లా వ్య.కా.సంఘం ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి**

**నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్తః**



ఉపాధి పనిలో కొలతలు లేకుండా రోజుకు రూ.600లు కూలీ ఇవ్వాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి, బోదులబండ గ్రామాలలో ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశాలకు ఆయన వెళ్ళి ఉపాధి కూలీలను కల్సి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేవి రామిరెడ్డి మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలు అందరికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందచేయాలని, రూ.4వేలు ఫెన్షన్ ఇవ్వాలని ఆయన చెప్పారు. ఉపాధి కూలీలకు గడ్డపలుగు, పార,తట్ట పనిముట్లను ఇవ్వాలని, పంట కాలువలు, రైతుల వ్యవసాయ భూముల అభివృద్ధి పనులకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ నెల 30వ తేదీన ఖమ్మం కలక్టరేట్ ముందు జరుగనున్న ధర్నాలో కూలీలు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మేట్లు గడ్డం భాగ్యలక్ష్మీ, కుమారి, యడవల్లి సైదమ్మ, శ్రీను, యశోద, వెంకటలక్ష్మీ, పొట్టపింజర వాణి, మరియమ్మ, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## మాధక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యవత పోరాడాలి

**-డివైఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి బొడ్డు మధు పిలుపు**

**నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్తః**



గంజాయి, డ్రగ్స్ వంటి మాధక ద్రవ్యాలకు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో యువత భాగస్వామ్యులు కావాలని డివైఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి బొడ్డు మధు పిలుపు నిచ్చారు. ఈ నెల 30వ తేదీ నుంచి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జరుగనున్న యువ చైతన్య సైకిల్‌యాత్రను విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో బొడ్డు మధు మాట్లాడుతూ నేడు సమాజంలో గంజాయి, డ్రగ్స్ వంటి మాధక ద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యవహారాలు యువతను పట్టిపీడిస్తూ జీవితాలను ఆగమాగం చేస్తున్నాయని ఆయన చెప్పారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాధక ద్రవ్యాలు పట్టణాల నుంచి మారుమూల గ్రామాలకు కూడా చేరాయనిఆయన ఆంధోళన వ్యక్తం చేసారు. మాధక ద్రవ్యాల బారిన పడకుండా యవతను చైతన్యవంతులను చేసేందుకే సైకిల్ యాత్రలను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రభుత్వ యువకులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేసారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన చెప్పారు. గ్రామ గ్రామాన సైకిల్‌యాత్ర నిర్వహిస్తూ యవత ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పోరాడుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదు

- త్వరలోనే అంగన్వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తాం...
- ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను చూడని పిల్లలపై కేసులు నమోదు చేయాలి...
- ప్రతి మారుమూల ప్రాంత ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలి..
- ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలి...
- పంచాయతీరాజ్‌శాఖపై మంత్రి ఫైర్
- గిరిజనుల అభివృద్ధికి కృషి...
- టెండర్లు పూర్తి అయ్యి పనులు ప్రారంభించని కాంట్రాక్టులను రద్దు చేయాలి..
- అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క






**కొత్తగూడెం, మే 28 – ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతీ ఒక్క పథకం నిరుపేదలకు, అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా అధికారులు చొరవ చూపాలని, అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారం పిల్లలకు అందేలా చూడాలని, అంగన్‌వాడీ అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హెచ్చరించారు. ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల అధికారులతో ఆమె సమీక్షించారు. మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పనితనాన్ని మెరుగుపరచడానికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదిక పైన అంగన్వాడి భవన నిర్మాణాలు పూర్తి చేయాలని, దేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో.. పిల్లల భవిష్యత్తు ఉపాధ్యాయులు చేతుల్లో ఉందన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలు పాఠశాలలను గుర్తించి అంగన్వాడి కేంద్రాలను అందులోకి మార్చాలని, త్వరలోనే అంగన్వాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని, అంగన్వాడి అధికారులు చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు. అధికారులను క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అంగన్వాడి అధికారులు జిల్లా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలని, అంగన్వాడి కేంద్రాలలో ఏదైనా సమస్య ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఆహారాన్ని సరఫరా చేస్తే వెంటనే తిరస్కరించాలని, పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా నాణ్యమైన ఆహారం మాత్రమే అందించాలని, గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల అలనా పాలన చూసుకోవడం కోసం క్రష్ కేంద్రాల ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలిలని, ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను చూడని పిల్లలపై కేసులు నమోదు చేయాలన్నారు. త్వరలోనే అంగన్వాడీ కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు ప్రారంభించాలని, వేసవి సెలవులు అనంతరం అంగన్వాడీ కేంద్రాల ప్రారంభం సెల్ఫీ విత్ అంగన్వాడీ కార్యక్రమాలు చేపట్టాలని, సమయానుకూలంగా సెంటర్లు తెరవని టీచర్లు, ఆయాలపై చర్యలు తీసుకోవాలన్నారు. వికలాంగులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, వయోవృద్ధులకు టేక్ కేర్ సెంటర్లు ప్రారంభించాలని, తప్పుడు సమాచారం పై వార్తలు రాస్తే కేసులు పెడతామని, అధికారులందరూ సమన్వయంతో పనిచేసి పిల్లల అభివృద్ధి తో పాటు దేశ అభివృద్ధికి తోడ్పడాన్నారు.,

అనంతరం మిషన్‌భగీరథ అధికారులతో సమీక్షిస్తూ... గాలి తర్వాత ప్రజలకు అత్యంత ముఖ్యమైనది నీరు అని, దానిని ప్రజలకు అందించడమే మనందరి అంతిమ లక్ష్యమన్నారు. ప్రతి మారుమూల ప్రాంత ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించాలని, వారం రోజులపాటు మిషన్ భగీరథ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. త్రాగునీటి సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా సురక్షితమైన త్రాగునీరు అందించాలని, నియోజకవర్గాలవారీగా మిషన్ భగీరథ ద్వారా చేపట్టిన పనులు నివేదికలు అందించాలని, మిషన్ భగీరథ ద్వారా మంజూరు అయిన, చేపడుతున్న పనుల వివరాలు స్థానిక శాసనసభ్యులకు తెలియపరచాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని, మిషన్ భగీరథ ద్వారా చేపడుతున్న పనులు సమన్వయపరచుటకు ప్రతి నియోజకవర్గానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. తాగునీటి సరఫరాలో సమస్యలు తలెత్తితే ప్రజలకు తెలియజేయాలని, త్రాగునీటి సరఫరా సమస్యలు తెలిపితే ప్రత్యామ్నాయల ద్వారా ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకున్న అధికారులందరికి అభినందనలు తెలిపారు.

తర్వాత పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్షించి పనితీరుపై మండిపడ్డారు. మంజూరైన పనులు పూర్తి చేయడంలో ఇంత నిర్లక్ష్యమా అని, టెండర్‌లు పూర్తి అయిన పనులు ఎందుకు చేయడం లేదని, వేసవిలో పనులు చేయకపోతే వర్షాకాలంలో చేస్తారా అని అన్నారు. కొంతమంది గుత్తేదారులకే కాంట్రాక్టులు చెబితే కుదరదని, మనకోసం కాంట్రాక్టర్లు ఉన్నారా, కాంట్రాక్టర్ల కోసం మనం ఉన్నామా, టెండర్లు పూర్తి అయ్యి పనులు ప్రారంభించని కాంట్రాక్టులను రద్దు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా అధికారులు కూడా తమ పద్ధతి మార్చుకోవాలన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేస్తే కొత్త పనులకు అనుమతులు ఇస్తామని, వారంలోగా పనులలో పురోగతి చూపించాలని, స్థానిక శాసనసభ్యులు పనుల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయకపోతే వాళ్లను బ్లాక్ లిస్టులో పెడతామని, గిరిజనుల అభివృద్ధికి రోడ్లు, బ్రిడ్జిలు ముఖ్యమన్నారు. హెచ్ఏఎం పథకం ద్వారా ప్రతి గ్రామానికి కనెక్టివిటీ ఉండే విధంగా రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, స్వతంత్రం వచ్చిన 75 సంవత్సరాలు కోయ సామాజిక వర్గంలో నేను మాత్రమే మంత్రివర్గంలో ఉన్నానని, గిరిజనుల అభివృద్ధికి కృషి చేస్తానని, నాకు అప్పగించిన శాఖల అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి, ఖమ్మం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేటకు తహశీల్దార్ కావలెను

- పదిరోజులుగా ప్రజల ఇక్కట్లు
- వనం బదిలీ తర్వాత శూన్యం
- సర్టిఫికెట్ల కోసం అల్లాడుతున్న విద్యార్థులు
- స్తంభించిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ
- ఈ ఊరు పేరు చెబితే ఆఫీసర్లు హడలిపోతున్నారా
- ఇక్కడ పనిచేస్తానంటున్న వారిపై ఛేదుకాయలు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట మండలం నియోజకవర్గానికి హెడ్‌క్వార్టర్. అయినా ఇక్కడ గడచిన పదిరోజులుగా తహశీల్దార్ లేరంటే రెవెన్యూ వ్యవస్థ ఎంత అందంగా పనిచేస్తున్నదో అర్థం చేసుకోవచ్చు. వనం కృష్ణప్రసాద్ బదిలీ తర్వాత ఈ సీట్‌లో ఎల్.వీరభద్రాన్ని నియమించారు. కానీ ఆయన ఈరోజు దాకా తన పాత స్థానంలో రిలీవ్ కాలేదు. పుష్కరాల డ్యూటీ కోసం అధికార్లే కావాలని ఆపారంటూ శాఖాపర వార్తలు బయటికొస్తున్నాయి. ఇంకో వెర్షన్ ఏమంటే.,అసలు అశ్వారావుపేట పేరు చెబితేనే ఆఫీసర్లు హడలిపోతూ జాయినవ్వడానికి సంశయిస్తున్నారని. మట్టి–ఇసుక తవ్వకాలు దరిమిలా సోషల్ మీడియా నిరంతర నిర్విఘ్న ఫిర్యాదులు.,దీనిపై ఉన్నతాధికారుల విచారణలు ఇలాంటి సమస్యలు ఈ ఆఫీస్‌లో చాలా ఎక్కువని కొత్తగా ఇక్కడికి రాబోయే వారిని కొందరు అంతర్గత సిబ్బందే బెదరగొట్టేస్తున్నారట. అందుకనే అశ్వారావుపేటలో పనిచేయాలంటే ఇదేదో నరక కూపంలా చిత్రీకరించి చూపించినట్లుగా కూడా వార్తలు వస్తున్నాయి. దీంతో ఈపోస్ట్ ప్రస్తుతానికి ఖాళీగా ఉంది. విద్యాసంవత్సరం త్వరలో ప్రారంభం కానున్నది. విద్యార్థులకు అనేక సర్టిఫికెట్లు ఇదే కార్యాలయం నుంచి జారీ కావాల్సి ఉంది. అదే విధంగా భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ స్తభించింది. ఆఫీసర్ లేకపోతే "కీ అప్‌డేట్" కాదు. అలాంటప్పుడు ప్రజల అవసరాలు ఎలా తీరతాయి. ఈనెల 30 లోపు తహశీల్దార్ జాయినవుతారా లేదా అనేది తెలుస్తుందంటున్నారు. జాయినవ్వకపోతే మరెవరినైనా మళ్ళీ మార్చి పంపుతారా తెలియదు. ఇక్కడ పనిచేయడానికి గతంలో ఇక్కడినుంచి వెళ్ళిన ఓ అధికారి ఉత్సాహం చూపుతున్నట్లు ప్రచారం జరుగుతున్నది. కానీ రాష్ట్రంలోని ఓ కీలక కేంద్రం "పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం" మాదిరి కక్ష సాధింపు చేస్తూ శునకానందం పొందుతున్నదనే అపప్రద ఉన్నది. అసలామాటకొస్తే దమ్మపేటకు కూడా మన్నీమధ్య దాకా తహశీల్దార్ లేరు. పై పంక్తిలో ప్రస్తావించిన "పిచ్చుక" కి స్థానికంగా మద్దతు లభించింది కూడా. దమ్మపేటకు పోస్ట్ ఇవ్వడానికి సిఫార్సులూ సిద్ధమయ్యాయి. అదే కీలక కేంద్రం ఇక్కడా మొకాలడ్డింది. చిన్న అధికార్ల మీద అతిపెద్ద స్థాయి అడ్డగోలుగా విరుచుకుపడుతూ.,నీలాపనిందలు మోపడం పట్ల లోలోపల చాలా వ్యతిరేకతని మూటగట్టుకుంటున్నది. ఎట్టకేలకు భగవాన్‌రెడ్డి జాయినయ్యారు. ఈయనకు ముందు పనిచేసిన అధికారి కూడా ఇలానే ఇబ్బంది పడ్డట్లు తెలుస్తున్నది. ఏదిఏమైనా అశ్వారావుపేటకు త్వరలో తహశీల్దార్ నియామకం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.

## మండలంలో కేంద్ర బృందం పర్యటన



**ములకలపల్లి మే 28 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఉపాధి హామీ పనులను పరిశీలించిన కేంద్ర బృందం బుధవారం సీతారంపురం,ములకలపల్లి పంచాయతీలల్లో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ బృందం సభ్యులు రాకేష్ కుమార్ అండర్ సెక్రెటరీ, అమీద్ కుమార్ మినిస్టర్ ఆఫ్ రురల్ డెవలప్ మెంట్ సెక్షన్ ఆఫీసర్ పర్యటించారు.ఇంకుడు గుంతలు,నర్సరీలు,బృహత్ ప్రకృతి వనాలను పరిశీలించారు.ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం లో చేపట్టిన ముకమామిడి రహదారిని పరిశీలించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణ లో మొక్కలు నాటారు. ఐకేపీ కార్యక్రమంలో ద్వాక్రా .మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించి ద్వాక్రా సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ విద్యా చందన్,ఎంపీడీఓ రేవతి,ఇంచార్జి ఎంపిఓ వెంకటేశ్వర్లు,ఉపాధి హామీ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శిలు ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



**ములకలపల్లి మే 28 ప్రభాతవార్త :**

మూడు రోజులు పాటు గ్యాంగ్ వార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి టోర్నమెంట్ బుధవారంతో ముగిసాయి.మండల పరిధిలోని తల్లపాయ పంచాయతీ రింగిరెడ్డిపల్లి గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా వివిధ పంచాయతీ లను నుండి వచ్చిన టీమ్ లు తలపడగా మొదటి బహుమతి ముత్యాలంపాడు టీం గెలుపొందగా రెండోవ బహుమతి జిన్నెలగూడెం,మూడవ బహుమతి గ్యాంగ్ వార్ టీం లు గెలుచుకున్నాయి.మొదటి బహుమతి 20 వేల రూపాయిలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రధానం చేయగా ఆ బహుమతిని స్థానిక కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ రావు,మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి,మాజీ సర్పంచ్ కారం సుధీర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.అలాగే రెండోవ బహుమతి జిన్నెల గూడెం టీం 15 వేల రూపాయలు నాగళ్ళ వెంకటేశ్వర్లు,తిరుపతిరెడ్డి ఇచ్చారు.మూడవ బహుమతి గ్యాంగ్ వార్ టీం 10 వేల రూపాయిలు మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుంపుల రవితేజ, మండల కాంగ్రెస్ నాయకులు శనగపాటి రవి,మడకం చిరుమప్ప,కొండ్రు సుందర్ రావు,కొండ్రు అనిల్, కీసరి రమేష్, కొండ్రు భాస్కర్, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లిలో ఘనంగా మా ఇంటి మణిదీపం

### - ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సత్కారం

### - స్వీట్ బాక్స్, ప్రశంసా పత్రం అందజేత



**కామేపల్లి,మే 28 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వ ర్యంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని బుధవారం ఘ నంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఇనపనూరి ప్రశాంత్ ధరణి దంపతులను మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జీ.రవీందర్,సిడిపి ఓ ఎన్ దయామణి, సూపర్వై జర్ వి.లలితమ్మ శాలువా కప్పి సత్కరించారు.స్వీట్ బాక్స్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.ఆడబిడ్డలే ఇంటి కి వెలుగు అన్నారు.మగ బిడ్డలతో సమానంగా ఆడబిడ్డలను చదివించాలని కోరారు.వారి అభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడా లని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ప్రమీల, జానకి, బసవమ్మ, నాగమణి, వరలక్ష్మి , పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఫేషియల్ డిఎస్ఆర్ యాప్ ఆర్థిక భారంపై కార్యదర్శులు నిరసన



**కారేపల్లి మే 28 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ కార్యదర్శులకు సంబంధించి ఫేషియల్ డిఎస్ఆర్ యాప్ నువ్యతిరేకిస్తూకార్యదర్శులపై ఆర్థిక భారం అంశంపై నిరసన తెలుపుతూ పంచాయతీ కార్యదర్శులు బుధవారం ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపి ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు నెహ్రూ మాట్లాడుతూ పంచాయతీ విధులు నిర్వహిస్తున్న కార్యదర్శుల పైన పంచాయతీరాజ్ శాఖ అమలు చేస్తున్న ఫేషియల్ డిఎస్ఆర్ యాప్ ను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీలకు గ్రాంట్ విడుదల చేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శులపై ఆర్థిక ప్రభావం పడుతుందన్నారు. పంచాయతీల నిర్వహణలో ఏ పనులు జరగాలన్న ఆర్థికంగా ముడిపడి ఉంటుందని పంచాయతీలలో నిధుల కొరత ఉండటంతో కార్యదర్శుల విధులు నిర్వహణ జటిలంగా మారిందన్నారు.కార్యదరుల పై పని భారం పెరగటం తో పాటు సొంతంగా డబ్బులు వెచ్చించి గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. పంచాయతీల నిర్వహణ కార్యదర్శులకు పెను భారంగా మారానున్నదని గ్రామ పంచాయతీ కి వచ్చే నిధులను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి మూడు హరిఉపాధ్యక్షులు మద్దెల వెంకటేష్కోశాధికారి కొత్తపల్లి అనూషఆర్గనైజింగ్ సెక్రటరీపెండ్ర అనిల్ కుమార్గౌరవ సలహాదారులు కొండపల్లి అనిల్ కుమార్ కె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడు మృతి

**కామేపల్లి,మే 28 ప్రభాతవార్త :**

చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం గోవింద్రా ల గ్రామంలో చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు ఏఎస్ఐ వెంకటరత్నం కథనం మేరకు ఇలా ఉన్నా యి.భూక్య బాలకృష్ణ (40) గత రెండేళ్ళ గా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఈ నేపథ్యంలో మనస్థాపం చెంది మంగళవా రం పురుగుమందు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు.దీంతో కుటుంబీకు లు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వై ద్యశాలకు తరలించారు.చికిత్స పొందు తూ బుధవారం తెల్లవారుజామున మృ తి చెందాడు.మృతునికి భార్య, కుమారు డు, కుమార్తె కలరు.ఈ సంఘటన వివరా లను పేర్కొంటూ మృతుని భార్య విజయ స్థానిక పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి ఎస్సై బి.సాయికుమా ర్ సారధ్యంలో కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపారు.

## గుట్ట కింద గుంపు గ్రామంలో ముగిసిన ప్రతిష్ట ఉత్సవాలు

**కారేపల్లి మే 28 ప్రభాతవార్త :**



సింగరేణి మండలం గుట్ట కింద గుంపు గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు బుధవారం అన్నదాన కార్యక్రమం తో ముగిసాయి. గ్రామంలో ఆంజనేయస్వామి. ముత్యాలమ్మ బొడ్డాయి ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభమయ్యాయి. బుధవారం చివరి రోజైన బుధవారంగణపతిపూజ, పుణ్యాహవచనం, మూలమత్ర అనుష్టానాలు, మండపారాధన పూజలు, గర్తన్యానం, దాతున్యానం, నవరత్నబీజన్యాసం, ఉదయం 800 దివ్యయంత్ర ప్ర విగ్రహమూర్తుల ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం అతురిక కళాన్యాసం, జీవకళహోమాలు, బింబదర్శనం, గోమాత దర్శనం, భక్తుల దర్శనం, దివ్యదృష్టి, కుంభదృష్టి, బోనాల సమర్పణ తో పాటు పూర్ణాహుతి, కార్యక్రమంతో ఉత్సవాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో స్వామి అరవింద స్వామి మాజీ సర్పంచ్ ఎట్టి రజని రామారావు గ్రామ పెద్దలు దొర పట్టీలు లక్ష్మీనరసు ఈసం ఆదినారాయణ వాసం వీరస్వామి కుంద నర్సింహారావు వార్డు నెంబర్ ముత్యాలు వార్డు నెంబరు రాంబాబు మహేష్ ఈసం సీతారాములు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

### - అజ్మీర హరినాయక్, వెగ్గలం సత్యనారాయణ



**కామేపల్లి, మే 28 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూ రి తారక రామారావు సేవలు ఎన్నటికీ మ రువలేనివని టిడిపి మండల నాయకులు అజ్మీర హరి నాయక్, వెగ్గలం సత్యనారా యణ అన్నారు.మండల కేంద్రమైన కామే పల్లిలో బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమా ల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమా ల పార్టీకి,ప్రజలకు చేసిన సేవలను కొని యాడారు.ఎన్టీఆర్ మహనీయుడని అ న్నారు.ఆయన ఆశయ సాధనకు తెలుగు తమ్ముళ్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఘనంగా నిర్వహించిన ఈ జయంతి వేడుకల్లో ఆ పార్టీ నాయకులు అజ్మీర శంకర్, అజ్మీరా శ్రీను తదితరులు పాల్గొ న్నారు.

## అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయండి

### - సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించండి

### - పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### - మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, తాసిల్దార్ సుధాకర్



**కామేపల్లి, మే 28 ప్రభాతవార్త:**

అకాల వర్షాలు, ప్రకృతి వైపరీ త్యాల పట్ల ప్రజలను అప్రమ త్తం చేయాలని మండల స్పెష ల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్ , తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ జి.శిరీష కోరారు.అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాల వల్లన కలిగే పరి ణామాల పై కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో బుధవారం నిర్వహించిన స మావేశంలో వారు పాల్గొని ప్ర సంగించారు.అకాల వర్షాల వ ల్లన జ్వరాలు,మలేరియా డెం గ్యూ,అతిసార వ్యాధుల వ్యాప్తి , నివారణ చర్యలు,తీసుకోవా ల్సి న జాగ్రత్తలపై ప్రజలకు అధికారులు, ఉద్యోగులు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్త లు సంపూర్ణ అవగాహన కల్పిం చి చైతన్య పరవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు,ఆ శా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.గ్రామాల్లో రోడ్ల పక్కన మురుగు నీరు నిల్వ లేకుండా శానిటేషన్, మరుగు దొడ్డులు,చుట్టూ ప్రక్కన ప్రదేశా లు శుభ్రంగా ఉంచటానికి గ్రా మాల లోని ప్రజలకు అవగాహ న కల్పించాలని సూచించారు. చెరువులు కట్టలు తెగకుండా లష్కర్ లు అందుబాటులో వుండాలని కోరారు,అదే విధం గా ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం యూనిట్లు, భూభారతి చట్టం, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తదితర అంశాలపై మండల స్థాయి అధికారులు ఉద్యోగు లతో నిర్వహించిన సమావేశం లో సమీక్షించారు.పలు సలహా లు సూచనలు కూడా చేశారు. ఈ సమావేశంలో ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఏవో బి. తారా దేవి, మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు, మండల పరిధిలోని పంచా యతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పాత కారాయిగూడెంలో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి ప్రారంభం

**పెనుబల్లి, మే 28, ప్రభాతవార్త:**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాత కారాయిగూడెం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజా పచ్చి రొట్ట విత్తనాలు బుధవారం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పచ్చి రొట్ట విత్తనాలు వినియోగించి భూసారాన్ని కాపాడుకొని పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలని పిలుపునిచ్చారు. నేల సారవంతత ను బట్టి రసాయన ఎరువులు వాడుకుని వీలైనంత వరకు సేంద్రీయ పద్ధతులు పాటించి నాణ్యమైన పంట పండించి సమాజ ఆరోగ్యం కాపాడాలని హితవు పలికారు. ప్రభుత్వం పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేస్తుందని ఈ అవకాశంను రైతులు సద్వినియోగం చేసుకుని వారి భూమి సారవంతం చేసుకోవాలని వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు కోరారు. అనంతరం రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కారాయిగూడెం అధ్యక్షుడు చింతనిప్పు సత్యం, మండల పెద్దలు పంది వెంకటేశ్వర రావు, చీకటి రామారావు, వంకాయలపాటి వెంకటేశ్వర రావు, స్థానిక వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎన్. ఎస్. వి. సమంత, హర్ష నందిని, సి. హెచ్. బుచ్చిబాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.